
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20 మహబూబాబాద్
బుధవారం 9, ఆగస్టు 2017



పునాసకు... ఊపిరి



జిల్లాలోని కేసముద్రంలో ఏపుగా పెరుగుతున్న పత్తిచేలు

- కరుణించిన వరుణుడు
- జిల్లాలో విస్తారంగా వర్షాలు
- తొర్రూరులో అత్యధికంగా 14 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు
- వరినాట్లకు సిద్ధమవుతున్న రైతులు

2


కదులుతున్న రేషన్ డొంక

- తీగలాగుతున్న సివిల్ సప్లై అధికారులు
- తొర్రూరు ఎంఎల్ఎస్ పాయింట్ కేంద్రంగా ఓరేంజ్‌లో అక్రమ దందా
- పంపకాల్లో తేడాతోనే విషయం పోలీసుల దాకా...
- జూన్ నుంచి ఇప్పటి వరకు 33,500 క్వింటాళ్లు కొల్లగొట్టారు
- ప్రాథమికంగా అంచనాకు వచ్చిన అధికారులు
- ముందు కృష్ణ... వెనక బడా అక్రమ రవాణా వ్యాపారి..?
- పరారీలో తొర్రూరు గోదాం ఇన్‌చార్జి గిరిబాబు





సోమవారం పోలీసులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని తిరిగి తొర్రూరు గోదాంలోకి తరలిస్తున్న దృశ్యం





3,7

తొర్రూరు ఎంఎల్ఎస్ పాయింట్ కేంద్రంగా సాగిన రేషన్ దందాలో తీగలాగితే డొంక కదులుతోంది. గోదాం ఇన్‌చార్జి గిరిబాబు, ప్రైవేటు వ్యాపారి శ్రీరామశెట్టి కృష్ణ కలసి ఓ రేంజ్‌లో దందా సాగించినట్లు తెలుస్తోంది. జూన్ నుంచి ఇప్పటి వరకు మొత్తంగా 33500 క్వింటాళ్ల బియ్యాన్ని మాయం చేసినట్లు అధికారులు అంచనాకు వచ్చారు. అయితే శ్రీరామశెట్టి కృష్ణ వెనక ఓ బడా బియ్యం అక్రమ రవాణా వ్యాపారి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ తతంగం అంతా ఆయనే నడిపినట్లు తెలుస్తోంది. అధికారులు సైతం ఆ దిశగానే విచారణను మొదలెట్టినట్లు తెలిసింది. తొర్రూరు ఘటనను సీరియస్‌గా తీసుకున్న అధికారులు మంగళవారం జిల్లాలోని మిగతా ఎంఎల్ఎస్ పాయింట్లలోనూ తనిఖీలు చేపట్టారు.

- తొర్రూరు

ఆదివాసీల.. అరణ్యరోదన

సెంటర్‌స్ప్రెడ్‌లో..



- ఐక్యరాజ్యసమితి గుర్తించినా.. పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

ప్రకృతి ప్రసాదించిన పచ్చలహారంతో కళకళలాడే అడవులు, గొడ్డూగోదా, జంతువులు, పక్షులు ఓ వైపు... స్వచ్ఛమైన నీటిలా నిష్కల్మష హృదయంతో పరిమళించే దృక్పథం నిండిన ఆదివాసీలు మరోవైపు! అడవితల్లి ఒడిలో పుట్టి, పెరిగే ఆదివాసీల జీవనశైలి వైవిధ్యభరితం. వేషధారణ, సంస్కృతి- సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు, ఎంచుకునే ఉపాధి మార్గాలు ఇలా.. ప్రతీ అంశంలోనూ విలక్షణత్వం విస్పష్టం అవుతుంది. సాంస్కృతిక, జీవ వైవిధ్యాలు సమ్మిళితమై ప్రతిబింబించే ఆదివాసీ గూడేల్లో కనీస సౌకర్యాల కల్పనలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఆర్భాటపు ప్రకటనలు మానుకొని, ఆదివాసీల ఆర్తనాదాలు వినేందుకు సర్కారు సమయాన్ని వెచ్చించాలి. నేడు 'ప్రపంచ ఆదివాసీ దినోత్సవం' సందర్భంగా కథనమిది.

- కొత్తగూడ

రవాణాశాఖలో నియామకాల ఊసేది..?

- 15 ఏళ్లుగా ఖాళీ పోస్టుల భర్తీపై దృష్టిసారించని ప్రభుత్వాలు
- 67 పోస్టుల్లో సగానికిపైగా ఖాళీ..
- పౌరసేవల్లో తీవ్ర జాప్యం

సెంటర్‌స్ప్రెడ్‌లో..

సబ్సిడీ గొర్రెలు అమ్మొద్దు..కొనొద్దు..

- బయ్యారంలో పశుసంవర్ధకశాఖ జేడీ పర్యటన
- గొర్రెల యూనిట్ల సందర్శన
- అవకతవకల ఘటనలో సొసైటీ నుంచి ఒకరి పేరు తొలగింపు..యూనిట్ బ్లాక్
- మరో వ్యక్తికి సబ్సిడీ గొర్రెలు అప్పగింత

2

కరుణించిన వరుణుడు

మహబూబాబాద్ అగ్రికల్చర్ : ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి అన్నదాతల ఆశలు ఆవిరవుతున్న క్రమంలో వర్షాలు కురిసి పునాసకు ఊపిరిపోసింది. బంగాళఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో గత రెండు రోజులుగా మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసాయి. దీంతో అపరాల పంటలు సాగు చేస్తున్న రైతులు ఊరట కలిగిస్తుండగా వరినాట్లు భారీ మొత్తంలో వేయడానికి మిగతా రైతులు సిద్ధమవుతున్నారు. గత 20 రోజులుగా వర్షాలు ముఖంచాటేయడంతో పెసర, మొక్కజొన్న, పత్తి పంటలు వడలిపోయి పూర్తిగా ఎండిపోతున్న తరుణంలో అల్పపీడన ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురిసి రైతులకు నష్టపోకుండ లాభం చేకూర్చింది.

పునాసకు.. ఊపిరి



మహబూబాబాద్ పట్టణ శివారులో పెరిగిన మొక్కజొన్న చేలు

వర్షాలతో మురిసిపోతున్న రైతులు..

గత రెండ్రోజుల నుంచి కురవి, తొర్రూరు, బయ్యారం, గార్ల, నెల్లికుదురు, డోర్నకల్, మహబూబాబాద్ మండలాల్లో భారీ వర్షాలు కురవగా మిగతా మండలాల్లో ఒక మోస్తారు నుంచి వర్షాలు కురిసాయి. దీని ఫలితంగా ఆయా పంటలకు ప్రాణ ప్రతిష్ఠ చేసినట్లయింది.పంటచేలన్ని పచ్చగా మారి కళకళలాడుతున్నాయి. రైతుల ముఖాల్లో నవ్వు కనిపిస్తోంది.



కేసముద్రంలో మిశ్రమ పంటగా వేసిన పసుపు

వరినాట్లకు సన్నద్ధం..

జిల్లాలో అత్యధికంగా వర్షాధార పంటలపైనే వ్యవసాయం చేస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు నిండితేనే వరి పండి రైతులు రెండు పూటల తిండితినగలుగుతారు. అలాంటిది ఈ ఖరీఫ్‌లో భారీ వర్షాలు కురవకపోవడంతో చెరువులకు సగం కూడ నీరు చేరలేదు. దీంతో రైతులు ఆలస్యంగానే వరినాట్లు వేయడానికి దుక్కులు దున్నుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో అధిక మొత్తంలో వరినాట్లు వేయడానికి సిద్ధమవుతున్నారు. వరి జిల్లాలో ఇప్పటి వరకు బావుల కింద, గతంలో కురిసిన వర్షాలకు 16225 హెక్టార్లలో వరినాట్లు వేశారు. మిగతా వరినాట్లు వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. పత్తి విషయానికొస్తే ఖరీఫ్‌లో 37599 హెక్టార్లలో పత్తి వేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 47249 హెక్టార్లలో వేశారు. ప్రధాన వాణిజ్య పంటైన పసుపును 4645హెక్టార్లలో వేయాల్సి ఉండగా 5617హెక్టార్లలో సాగు చేస్తున్నారు. మొక్కజొన్నలు 13880 హెక్టార్లలో సాగు చేయాల్సి ఉండగా 15301 హెక్టార్లలో సాగు చేస్తుండగా కందులు 2367కి గాను 2564 హెక్టార్లలో, వేరుశనగ 161 హెక్టార్లకు 174 హెక్టార్లలో సాగు చేస్తున్నారు.

తగ్గుముఖం పట్టిన వర్షాలు..

ఈ జూలై నెలలో 16 మండలాల్లో 269.88 మి.మీటర్ల వర్షపాతం పడాల్సి ఉండగా జూలై 31 వరకు 209.47 మి.మీటర్ల వర్షంపడింది. సగటున జిల్లాలో 60.41 మి.మీటర్ల వర్షపా తం తగ్గింది. కేవలం 8 మండలాల్లో 20 నుంచి 59 శాతం వరకు వర్షాలు పడగా మిగతా మండలాల్లో నామమాత్రంగానే పడింది. జూన్‌లో 130.77 మి.మీటర్ల వర్షపాతం పడాల్సి ఉండగా 201.54 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. సగటున 54.11 శాతం అధికంగా వర్షం పడడంతో రైతులు కాలం అవుతుందిలే అని ఉవ్విళ్లూరిన రైతులకు జూలై నెలలో వర్షాలు ముఖం చాటేయడంతో రైతుల ముఖాలు వాడిపోయాయి. ఆగస్టు నెలలో గత రెండు రోజులుగా బంగాళఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షా లు ఇలాగే కొనసాగితే పునాస పంటలు చేతికి వచ్చి వరినాట్లు పడి ధాన్యం చేతికివచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ నెలలో భారీ వర్షాలు కురవాలని రైతులు వరణుని వేడుకుంటున్నారు.

జిల్లాలో విస్తారంగా వర్షాలు..

తొర్రూరులో అత్యధికంగా 14 సెంటీ మీటర్ల వర్షపాతం

ఆనందం వ్యక్తం చేస్తున్న రైతులు

మహబూబాబాద్ టౌన్ : జిల్లాలో మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. వారం రోజులుగా వేసవి కాలం తరహాలో ఉక్కపోతకు గురైన ప్రజలు సోమవారం రాత్రి, మంగళవారం పడిన వర్షంతో ఉపశమనం పొందారు. సోమవారం రాత్రి నుంచి ఆరంభమైన చిరుజల్లులు, మోస్తారు వర్షాలు మంగళవారం మధ్యాహ్నం వరకు కురిసాయి. దీంతో రైతాంగంలో ఆనందం వెల్లివిరుస్తోంది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో చెరువుల్లోని భారీగానే నీరు వచ్చిచేరింది. జిల్లాలో అత్యధికంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలో 140.4 మీల్లీ మీటర్ల(14సెంటీమీటర్లు) వర్షం కురవగా అత్యల్పంగా మరిపెడలో 3.0 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. కురవిలో 124.4 మిల్లీ మీటర్లు, గార్లలో 63.8, బయ్యారంలో 48.2, నెల్లికుదరు 32.4, డోర్నకల్ 25.2, మహబూబాబాద్ 23.2, గూడూరు 10.8, నర్సింహులపేట 6.2, కేసముద్రం 4.2 వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా 488 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా సగటున 40.66 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.



కురవి చెరువులోకి భారీగా చేరిన వరదనీరు



మంగళవారం మానుకోటలో వర్షంలో ఇబ్బందులు పడుతూ బైక్‌పై వెళ్తున్న ప్రయాణికులు



జలకళతో తొర్రూరు మండలంలో నిండిన చెర్లపాలెం కర్రెవాని కుంట

తొర్రూరులో..

తొర్రూరు : మండల పరిధిలో సోమవా రం రాత్రి భారీ వ ర్షం కురియడంతో చెర్లపాలెం గ్రామ శివారు కర్రెవాని కుంట, కాల్వానికుంట, ఊర కుంట లు పూర్తిగా నిండాయి. పంటలను రక్షించే విధంగా ఒక్కరోజే 140.4 మిల్లీమీటర్ల వర్షపా తం నమోదైంది. మండల పరిధిలోని ఆకేరు వాగుతో పాటు చెర్లపాలెం సమీపంలోని వాగు కల్వర్టుపై నుంచి పొంగింది. మండల పరిధిలోని మిగిలిన చెరువుల్లో వరద నీరు చేరుతోంది. రైతులు సాగు పనుల్లో నిమగ్నమయ్యారు.

సబ్సిడీ గొర్రెలను అమ్మొద్దు...కొనొద్దు..

బయ్యారంలో పశుసంవర్ధక శాఖ జేడీ పర్యటన

బయ్యారం : ప్రభుత్వం నిబంధనల ప్రకారం సబ్సిడీ గొర్రెను అమ్మవద్దు.. కొనవద్దని పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ (జేడీ) ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. బయ్యారం మండలంలోని ఇర్సులాపురం గొర్రెల కాపు సంఘం (సొసైటీ) నుంచి ప్రభుత్వాన్ని మోసగించి చీటింగ్‌కు పాల్పడిన వ్యక్తి పేరు తొలిగించి యూనిట్‌ను బ్లాక్ చేసినట్లు జేడీ పేర్కొన్నారు. మంగళవారం బయ్యారం వచ్చిన జేడీ తొలుత గ్రామంలోని పలు గొర్రెల యూనిట్లను పరిశీలించారు.

అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఇర్సులాపురంలో మొత్తం 146మందిలో.. తొలి దఫా కింద 73మందిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు వచ్చిన బడ్జెట్ ప్రకారం 13మందికి గొర్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వాన్ని మోసగించేలా చీటింగ్‌కు పాల్పడిన కేస వీరన్న అనే వ్యక్తి పేరును సొసైటీ నుంచి తొలగించి ఆ యూనిట్‌ను బ్లాక్ చేసినట్లు పేర్కొన్నారు. అంతేకాక గతంలో వీరన్నకు కేటాయించిన గొర్రెలను సైతం స్వాధీనం చేసుకుని ఎంపికైన తరువాత వరుసలోని లబ్ధిదారుడికి అందజేయనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు చీటింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏడీ పురేందర్, మండల పశువైద్యాధికారి హరీశ్‌రెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



బయ్యారంలో గొర్రెలను పరిశీలిస్తున్న పశుసంవర్ధకశాఖ జేడీ ప్రవీణ్‌కుమార్

నేడు విద్యుత్ పరిష్కార వేదిక

కేసముద్రం : మహబూబాబాద్, కేసముద్రం మండలాల్లోని విద్యుత్ వినియోగదారులకోసం ధన్నసరి సబ్‌స్టేషన్‌లో ఈనెల9న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సమస్యలపై పరిష్కార వేదికను ఏర్పాటు చేస్తున్నట్లు ఏఈ శశిధర్ తెలిపారు. ఈ వేదికకు ట్రాన్స్‌కో చీఫ్ జనరల్ మేనేజర్ కిష్టయ్య హాజరవుతున్నారని, విద్యుత్ వినియోగదారులు తమ దీర్ఘకాలిక సమస్యలను ఇక్కడ పరిష్కరించుకునే వీలుందని తెలిపారు.

కదులుతున్న రేషన్ డొంక

- తీగలాగుతున్న సివిల్ సప్లై అధికారులు
- తొర్రూరు ఎంఎల్ఎస్ పాయింట్ కేంద్రంగా అక్రమ దందా
- పంపకాల్లో తేడాతోనే విషయం పోలీసుల దాకా...
- జూన్ నుంచి ఇప్పటి వరకు 33,500 క్వింటాళ్లు కొల్లగొట్టారు
- ప్రాథమికంగా అంచనాకు వచ్చిన అధికారులు
- ముందు కృష్ణ.. వెనక బడా అక్రమ రవాణా వ్యాపారి..?
- పరారీలో తొర్రూరు గోదాం ఇన్‌చార్జి గిరిబాబు

తొర్రూరు : తొర్రూరు ఎంఎల్ఎస్ పాయింట్ కేంద్రంగా సాగిన రేషన్ దందాలో తీగలాగితే డొంక కదులుతోంది.అంతా కలసి కట్టుగానే యవ్వారం సాగించినట్లు తెలుస్తోంది. పంపకాల్లో తేడా రావడంతోనే పంపిణీ బియ్యం తరలుతున్నాయంటూ అందులో కొంతమంది పోలీసులకు సమాచారం అందించినట్లు తెలుస్తోంది. తొర్రూరు సివిల్ సప్లై గోదాం ఇన్‌చార్జి గిరిబాబు సహకారంతో అక్రమార్కులు ఓ రేంజ్‌లో దందా సాగించినట్లు తెలుస్తోంది. ఇందులో కార్యాలయ సిబ్బందితో పాటు హమాలీలకు కొన్ని చెల్లింపులు సాగినట్లు తెలుస్తోంది. చెల్లింపుల్లో తేడా రా వడంతోనే విషయం పోలీసుల దాకా వెళ్లినట్లు సమాచారం. జూన్ నుంచి ఇప్పటి వరకు 15లారీ లోడ్‌లలో మొత్తంగా 33500 క్వింటాళ్ల బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి ఇతర రాష్ట్రాలకు తరలించినట్లు అధికారులు అంచనాకు వచ్చారు. సోమవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో రేషన్ బియ్యం లారీ పట్టుబడడంతో సివిల్ సప్లై టాస్క్‌ఫోర్స్ రాష్ట్ర అధికారులు విచారణ చేపట్టారు. ఎంఎల్ఎస్ పాయింట్ కేంద్రం నుంచే బియ్యాన్ని తోడేస్తుండటం ఆశాఖ ఉన్నతాధికారులను నివ్వెరపరిచింది. ఈక్రమంలోనే మంగళవారం రెండోరోజూ తొర్రూరు ఎంఎల్ఎస్ పాయింట్ కేంద్రంలో రాష్ట్ర సివిల్ సప్లై టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డీ బి.రాజేశం ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. తొర్రూరు ఘటనను అధికారులు సీరియస్‌గా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే జిల్లాలోని మిగతా కేసముద్రం, మానుకోట, కొత్తగూడ ఎంఎల్ఎస్ గోదాంల్లో కూడా పోలీసులు తనిఖీలు చేపట్టారు. స్టాక్ వివరాలను తెలుసుకునే ప్రయత్నాలను ఆరంభించారు. ఇక తొర్రూరులో రెండోరోజూ సివిల్ సప్లై అధికారుల జరిపిన విచారణలో పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడైనట్లు తెలుస్తోంది. విశ్వసనీయంగా తెలిసిన వివరాల ప్రకారం..

ముందు కృష్ణ...వెనకెవరు..?!

తొర్రూరు మండలం మాటేడు గ్రామానికి చెందిన శ్రీరామశెట్టి కృష్ణ అనే వ్యక్తి ఈ దందాలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఆయన వెనక మాత్రం ఓ బడా బియ్యం అక్రమ రవాణా వ్యాపారి ఉన్నట్లు సమాచారం. అధికారులు సైతం ఆ దిశగా విచారణ కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. శ్రీరామశెట్టి కృష్ణ పట్టణ కేంద్రానికి చెందిన ఓ బియ్యం అక్రమ రవాణా వ్యాపారి వద్ద గుమస్తాగా పనిచేస్తున్నాడు. ఆ బడా వ్యాపారినే కృష్ణను ముందు పెట్టి యవ్వారం మొత్తం నడుపుతున్నట్లు సమాచారం. సదరు వ్యాపారి కృష్ణ పేరు మీద శ్రీసోమేశ్వర ట్రేడర్స్ లైసెన్స్‌ను మార్చి నెలలో పొందినట్లు తెలుస్తోంది. దీనికి మండలంలోని మాటేడు గ్రామంలోని చిరునామాను చూపాడు. ఈలైసెన్స్‌తో కృష్ణ వడ్లు, బియ్యం, మిర్చి, పత్తి కొనడానికి లీగల్‌గా అర్హత సాధించాడు. వాస్తవానికి కృష్ణ మాత్రం మాటేడులో ఎటువంటి కార్యాలయం ఏర్పాటు చేయలేదు. రైతుల వద్ద నుంచి వడ్లు కొనుగోలు చేసి బియ్యంగా మార్చి వ్యాపారం చేసుకుంటున్నట్లు పేర్కొంటూ లైసెన్స్ పొందాడు. ఈ లైసెన్స్‌ను కేవలం రేషన్ బియ్యం దందాకే వినియోగించుకుంటున్నాడు. జూన్ నెల నుంచి ఆగస్టు వరకు 15 లారీల రేషన్ బియ్యం 33, 500 క్వింటాళ్లను మహారాష్ట్ర జిల్లా గోండియా ప్రాంతానికి తరలించినట్లు అధికారులు అంచానాకు వచ్చారు. ఈమొత్తంలో దందాలో రూ.60లక్షలకు పైగా వెనకేసుకున్నట్లు విచారణలో తేలినట్లు తెలుస్తోంది.


పరారీలోనే గిరిబాబు

సివిల్ సప్లై గోదాం నుంచి లారీ ద్వారా రేషన్ బియ్యం తరలింపునకు ప్రధాన కారకుడైన తొర్రూరు సివిల్ సప్లై గోదాం ఇన్‌చార్జి గిరిబాబు పరారీలోనే ఉన్నాడు. ఆయన కోసం పోలీసులు గాలింపును తీవ్రతరం చేశారు. సివిల్ సప్లై అధికారులు సైతం ఎన్నిరోజులుగా అక్రమ రవాణా కొనసాగుతోంది.? అవినీతిలో హమాలీల భాగస్వామ్యం ఎంత..? కార్యాలయ సిబ్బంది పాత్ర ఎంత..? అనే కోణంలో విచారణను కొనసాగిస్తున్నట్లు తెలిసింది. అక్రమ మార్గంలో తరలించే బియ్యం లోడింగ్ సమయంలో హమాలీలు ఎక్కువ డబ్బులు తీసుకునే వారని, గోదాం పరిధిలో పనిచేసే కింది స్థాయి సిబ్బందికి వాటాల విషయంలో ఘర్షణ తలెత్తడంతోనే విషయం పోలీసులకు చేరిందని తెలుస్తోంది.

అధికారుల తనిఖీలు ఏవి

ట్రేడ్ లైసెన్స్ పొందిన వ్యాపారులు చట్ట ప్రకారం వ్యాపారం నిర్వహించడంతో పాటు వారు సేకరించిన ధాన్యం వివరాలు, విక్రయించిన ధాన్యం వివరాలు రిజిస్ట్రార్‌లో పొందు పర్చాల్సి ఉంటుంది. ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించడంతో పాటు నెలవారి లావాదేవీలు సేల్స్‌ట్యాక్స్ అధికారులకు అప్పగించాల్సి ఉంటుంది.సేల్స్ ట్యాక్స్ అధికారులు ఏమాత్రం తనిఖీలు నిర్వహించకుండా నెల వారిగా మాముళ్లు పొందుతూ అక్రమార్కులకు సంపూర్ణ సహకారం అందిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

జిల్లా వ్యాప్తంగా ట్రేడ్ లైసెన్స్ పొందిన వారిలో 20 మంది వరకు రేషన్ బియ్యం అక్రమ రవాణ కోసమే ట్రేడ్ లైసెన్స్‌లు పొందినట్లుగా తెలుస్తోంది. వారందరి అక్రమ వ్యాపారాలకు సమగ్ర విచారణ కొనసాగిస్తే మరిన్ని వాస్తవాలు వెల్లడి కానున్నాయి.


Government of TELANGANA
C.T.DEPARTMENT
(Self Printed CST e-Way Bill)

FORM OF WAY BILL | FORM X or FORM 600

CST | Way Bill No. : 361706227882276

1. Office of Issue : CTD-ON LINE SERVICE | 2. Date of Issue : 22-06-2017
3. Name and address of the Dealer to whom Waybill issued by the CTD :
Name : SRI SOMESHWARA TRADERS
Address : 8 39,MATEDU,THORRUR,THORRUR,TELANGANA,WARANGAL,506163
TIN : 36445544618 | STATE : TELANGANA
4. Place From which consigned : MATEDU | To which consigned : AMGAON
5. IF THE CONSIGNER IS TRANSPORTING THE GOODS
(a) In pursuance of sale for purpose of delivery to the buyer ; or
(b) After purchasing them; or
(c) From one of the shops or godown to an agent for sale;
(d) From shop or godown to another shop or godown for purpose of storage or sale; or
(e) To his principal, having purchased them on his behalf ; or
(f) To his agent for sale on consignment basis.
(Mark whichever is applicable)
Name and address of the Other Dealer/Person to whom the Goods are Consigned or from whom Goods were Purcha[sed]
(Buyer or self or Agent or Principal)
Name : BALAJI FOOD PRODUCTS
Address : BALAJI FOOD PRODUCTS AMGOAN GONDIA
TIN : 27660736106
6. Description, Quantity and Value of the Goods :

Commodity	Invoice No./Date	Quantity	Value (Rs)
PADDY , RICE AND BY-PRODUCTS	111 / 22-06-2017	100.0000 QUINTALS	2,09,00[0]
		TOTAL	2,09,00[0]

7. Name of the Owner of the goods vehicle or vessel by which the goods are consigned :
Transporter Name : RAJU | Vehicle/Vessel No. :
DECLARATION : We certify that to the best of my/our knowledge the particulars furnished here are true and correct.
Signature of the Dealer to whom Waybill issued

రేషన్ బియ్యం తరలించడానికి శీరామశెట్టి క్రిష్ణ పొందిన వే బిల్లు

మానుకోట ఎంఎల్ఎస్ పాయింట్‌లో పోలీసుల తనిఖీ

మహబూబాబాద్ క్రైం : తొర్రూరు ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి అక్రమంగా రేషన్ బియ్యం తరలిన ఘటన వెలుగులోఇక రావడంతో మంగళవారం జిల్లాలోని మహబూబాబాద్, కేసముద్రం, కొత్తగూడ, తొర్రూరులో ఎంఎల్ఎస్ పాయింట్లలో తనిఖీలు జరిపారు. మహబూబాబాద్‌లోని వ్యవసాయ మార్కెట్ ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్‌ను మంగళవారం టౌన్ సీఐ ఆధ్వర్యంలో తనిఖీ చేపట్టి పాయింట్‌లో ఉన్న పీడీఎస్, ఎండీఎం బియ్యం బస్తాలను లెక్కించి జిల్లా మేనేజర్ యు.మహేందర్‌ను వివరాలు అడిగి తెలుసుకుని స్టాక్ రిజిస్ట్రర్లను పరిశీలించారు. వివిధ కారణాలతో పట్టుబడి స్వాధీనం చేసుకున్న పీడీఎస్ బియ్యం 54 బ్యాగులను, 835 ఎండీఎం బియ్యాన్ని పరిశీలించారు. అనంతరం పాయింట్ నుంచి ఎన్ని రేషన్‌షాపులకు సరఫరా అవుతున్నాయో తెలుసుకున్నారు. మహబూబాబాద్ 63, కురవి 54, డోర్నకల్ 66, నెల్లికుదురు 15 వెరసి 178 రేషన్‌షాపులకు బియ్యం సరఫరా అవుతున్నట్లు మేనేజర్ చెప్పారు. అంతేకాకుండ ఎంఎల్ఎస్ పాయింట్‌కు ఎప్పుడు స్టాక్ వచ్చి ఎప్పుడు వెళ్తాయో అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో మహబూబాబాద్ ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జి రాంప్రసాద్, క్వాలిటి కంట్రోల్ టెక్నికల్ అసిస్టెంట్ కె.ఓబుల్‌శెట్టి పాల్గొన్నారు. కేసముద్రంలోని మండల్ లెవల్ స్టాక్ (ఎంఎల్ఎస్)పాయింట్‌ను ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తనిఖీ చేశారు. ఇక్కడి ఎంఎల్ఎస్పాయింట్‌లో ఎలాంటి అవకతవలు లేవని రికార్డుల ప్రకారమే సరుకు ఉందని ఆయన తెలిపారు.


మహబూబాబాద్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న టౌన్ సీఐ జబ్బార్

మా భూమిలో అక్రమంగా క్వారీ నిర్వహిస్తున్నారు

వేంనాగార్జున రెడ్డి కుటుంబ సభ్యుల ఆరోపణ

గూడూరు రూరల్ : గూడూరు మండలం తీగలవేణిలోని తమకు సంబంధించిన భూమిలో కొందరు అక్రమంగా గ్రానైట్ క్వారీ నడుపుతున్నారని అదే గ్రామానికి చెందిన వేం నాగార్జున రెడ్డి, వేం నాగిరెడ్డి ఆరోపించారు. ఆగ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామ శివారు సర్వేనెంబరు 189/అ, 192/అ సర్వేనెంబర్‌లో 6 ఏకరాల 37 గుంటలు, సర్వేనెంబర్ 187లో 4 ఏకరాల భూమి తమదేనని పేర్కొన్నారు. తమ తాతగారు వేం వేంకట్‌రెడ్డి పేరుమీద 56 ఏకరాల 37 గుంటల భూమి ఉండగా ఆ భూమిని మా తండ్రులు వేం రాంచంద్రారెడ్డి, వేం సత్యానారాయణరెడ్డిల పేరుమీద రెవెన్యూ రికార్డుల్లో నమోద్దై ఉందని అన్నారు. ఫోర్జరీ సంతాకాలతో క్వారీ యజమాని స్వాధీనం చేసుకుని అనుభవిస్తున్నాడని ఆరోపించారు. ఎలాంటి ఆధారాల్లేకుండా 10 ఎకరాల 37 గుంటల స్థలంలో క్వారీ నిర్వహణ జరుగుతోందన్నారు. ఈవిషయంలో నూతన జిల్లాల ఏర్పాటు అనంతరం 2016 అక్టోబర్ 17న జిల్లా గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా ఆదేశాల మేరకు సర్వే నెంబర్ 189/అ, 192/అ, 187లలో రెవెన్యూ అధికారుల సమక్షంలో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఇదే విషయంపై కలెక్టర్, తహసీల్దార్, మైనింగ్ ఏడీలకు ఫిర్యాదు చేసినట్లు స్పష్టం చేశారు. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.


భూమి పత్రాలను చూపిస్తున్నా నాగార్జున రెడ్డి,కుటుంబ సభ్యులు

పెనుగొండలో బంగారం చోరీ


కేసముద్రం : మండలంలోని పెనుగొండ గ్రామంలో మూడున్నర తులాలు సుమారు రూ.లక్ష విలువైన బంగారం చోరీ జరిగినట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గ్రామంలోని గంధసిరి సతీష్ ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి సతీష్ భార్య విజయ మెడలోని మూడున్నర తులాల పుస్తెలతాడు, ఇంట్లోని రూ.11వేల విలువైన సామ్‌సాంగ్ ఫోన్ అపహరించుకుపోయినట్లు ఎస్సై తెలిపారు. ఈ చోరీ అనంతరం ఆ దుండగుడు గ్రామంలోని కన్మంతరెడ్డి ఉపేందర్‌రెడ్డి ఇంట్లో కుటుంబ సభ్యులపై దాడి చేసి పారిపోయినట్లు చెప్పారు. బాధితులు సోమవారం ఫిర్యాదు చేయగా విచారణ అనంతరం మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

10న గార్లలో ఉచిత కంటి వైద్యశిబిరం

గార్ల: అఖిల కంటి ఆస్పత్రి ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈ నెల 10నగార్లలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీహరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గార్ల గ్రామపంచాయతీ ఆవరణలో జరుగు వైద్య శిబిరంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

తొర్రూరు: మండలంలోని మాటేడు గ్రామ సమీపంలో వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారిపై మంగళవారం ఉదయం ట్రాలీ వాహనం ఢీకొని గ్రామానికి చెందిన కుంచం చంద్రయ్య (65) మృతి చెందాడు. ఎస్సై డి.రమణమూర్తి కథనం ప్రకారం .. ఇంటి నుంచి సైకిల్‌పై చెలుక వద్దకు వెళ్తున్న క్రమంలో దంతాలపల్లి నుంచి తొర్రూరు వైపు వస్తున్న బొలోరో ట్రాలీ వాహనం వేగంగా ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య అంజమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


చంద్రయ్య (ఫైల్)

12న జనబంధు సామాజిక సేవా సంఘం ఆవిర్భావ సభ

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ఈ నెల 12న జనబంధు సామాజిక సేవా సంఘం ఆవిర్భావ సభను నిర్వహిస్తున్నట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల అయోధ్య రామయ్య మంగళవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని పూసపల్లి రోడ్డులోనున్న గూడ అంజయ్య ప్రాంగణంలో జనబంధు సామాజిక సేవా సంఘం ఆవిర్భావ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా జానపద కళలు, సాహిత్య పరిశోధకుడు డాక్టర్ జయధీర్ తిరుమళ్‌రావు, ప్రముఖ కవి సీతారాం హాజరుకానున్నట్లు వెల్లడించారు. కవులు, కళాకారులు, ప్రజాస్వామిక వాదులు, సామాజిక వేత్తలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

బోరుమంటున్నారు

శిథిలావస్థకు చేరిన చేతి పంపులు
తాగునీటి సమస్య జటిలం


పోనుగోడు శివారు చిర్రకుంటలో ఇసుకలో పూడుకుపోయిన బోరు

గూడూరు రూరల్ : గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో చేతి పంపులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రభుత్వ బోర్లను ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించినా, ఇసుకలో పూడుకుపోయినా పట్టించుకునేవారే కరువయ్యారు. బోర్ల మరమ్మత్తుల్లో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

గూడూరు మండలంలో 21 గ్రామాలు ఉండగా 200కు పైగా గిరిజన గ్రామాలు, గూడాలు, తండాలున్నాయి. ఈ ప్రాంత వాసుల తాగునీటి అవసరాలను తీర్చేందుకు సుమారు 200పై చిలుకు బోర్లున్నాయి. ఇందులో 150 బోర్లు ఏదో ఒక సమస్యతో పని చేయడం లేదు. దీంతో వర్షాకాలంలోనే తాగునీటి ఎద్దడి నెలకొంది. గ్రామాల్లో నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు తాగు నీటిని అందించాల్సిన అధికార యంత్రంగం నిర్లక్ష్యం వహిస్తోంది.

నీటికిట్లపై నిర్లక్ష్యం....

తాగునీటి నాణ్యతను పరీక్షించేందుకు ప్రభుత్వం అందించిన నీటి కిట్ల వినియోగంపై అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తోంది. క్రమం తప్పకుండా నీటి పరీక్షలు చేయాల్సి ఉన్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. దీంతో మండలంలోని వివిధ ప్రాంతల్లో కలుషిత నీటిని తాగి అనేక మంది రోగాల భారిన పడుతున్నారు. సురక్షితమైన మంచినీటిని ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వాటర్ కిట్లను అధికారులు మూలన పడేస్తున్నారు. గ్రామ పంచాయతీలకు కిట్లను అందిస్తే, వాటిని క్షేత్రస్థాయి సిబ్బంది పట్టించుకున్న దాఖలాలు లేవు. సీజన్‌లో ఒక గ్రామ పంచాయతీ పరిధిలోని రెండు శివారు గ్రామల్లో నీటి పరిక్షలు నిర్వహించాలన్న నిబంధనలను అధికారులు అటకెక్కించారు. ఈ కిట్లద్వారా చేతిపంపులు, బోర్లు, తాగునీటి పథకాల నీటిని పరీక్షించాలి. దీంతో లక్షలాది రూపాయల విలువచేసే కిట్లు మూలకుపడ్డాయి.

పట్టించుకునేవారేరీ...

జాతీయ గ్రామీణ తాగునీటి నాణ్యాత పరిశీలన, పరిరక్షణ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ఫీల్డ్‌టెస్ట్ కిట్‌తో ప్రతీ ఆరు నెలలకు ఒకసారి రసాయన పరీక్షలు, మూడు నెలలకు ఒకసారి సూక్ష్మక్రిముల పరిమాణాన్ని పరీక్షించాల్సి ఉంటుంది. ఈ విధానంపై అధికారులు, గ్రామ కార్యదర్శులకు, అంగన్‌వాడి తదితర సిబ్బందికి తూతూమంత్రంగా శిక్షణనిచ్చారని ఆరోపణలున్నాయి. గ్రామస్థాయిలో తాగునీటి బోర్ల సమస్యను పరిష్కరించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారుల మధ్య సఖ్యత కుదరటం లేదన్న ఆరోపణలున్నాయి. వేసవికాలంలో హడావిడి చేసే అధికారులు తర్వాత ఆ సమస్యను పరిష్కరించేందుకు దృష్టి కేంద్రీకరించడం లేదు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శలు వస్తున్నాయి. గ్రామాల్లో ఒకరిద్దరు బోర్లను ఆక్రమించుకుంటుండగా, మరికొందరు అభివృద్ధి, ఇతర పనుల నిమిత్తం బోర్లను మూసివేస్తున్నా పట్టించుకోనే వారు కరువయ్యారు.

సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

10 నుంచి 18 వరకు జిల్యా వ్యాప్తంగా వేడుకలు
గోపా జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ టౌన్: గోల్కొండ నవాబును ఎదిరించి బహుజనుల జెండాను ఎగురవేసిన సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఊరురా నిర్వహించాలని గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) జిల్లా అధ్యక్షుడు బిక్కి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సామన్యగౌడ కుటుంబంలో జన్మించి అట్టడుగు వర్గాల రాజ్య విస్తరణకు వారిని ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనత సర్వాయి పాపన్నదేనన్నారు. మహబూబాబాద్‌లో మంగళవారం నిర్వహించిన గోపా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు.

10 నుంచి మండల కేంద్రాల్లో జయంతోత్సవాలు

సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు ఆసంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 10న ఉదయం పెద్ద వంగర, మధ్యాహ్నం దంతాలపల్లి, 11న ఉదయం గార్ల, మధ్యాహ్నం బయ్యారం, 12న ఉదయం కేసముద్రం, 14న ఉదయం నర్సింహులపేట, మధ్యాహ్నం చిన్నగూడూరు, 15న ఉదయం మరిపెడ, మధ్యాహ్నం కురవి, డోర్నకల్, 16న ఉదయం పెద్దగూడూరు, మధ్యాహ్నం గంగారం, కొత్తగూడ, 17న ఉదయం నెల్లికుదురు, చివరి రోజైన 18న ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని మానుకోట, 11గంటలకు తొర్రూరు డివిజన్ కేంద్రంలో పాపన్న జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, కోశాధికారి సమ్మెట వెంకన్న, రమేష్, సుభాష్, శ్రీనివాస్, నాగార్జున పాల్గొన్నారు.

‘సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి’


నెల్లికుదురులో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

నెల్లికుదురు: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్, ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా నాయకడు మిత్తింటి శ్రీనివాసులు, టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎర్ర వెంకన్న మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 10 మండల కేంద్రాలలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సీపీఎస్‌ను అమలుపరిచే 653, 654, 655 జీవోలను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ ధర్నాలో ఉపాధ్యాయులందరు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఉప్పలయ్య, దర్గాహుస్సేన్, శ్రీనివాస్, బాలు, ఆశయ్య, జంపన్న, సంపత్‌రెడ్డి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

‘నాన్‌ట్రైబల్‌కు ఇచ్చిన పట్టాదార్ పాస్‌పుస్తకాలు రద్దుచేయాలి’

గూడూరు: గూడూరు రెవెన్యూ అధికారులు నాన్ ట్రైబల్‌లకు ఇచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రద్దుచేసి అట్టి భూములను ఆదివాసీలకు పంచాలని మన్యసీమ పరిరక్షణ సమితి (డోలుదెబ్బ)జిల్లా అధ్యక్షురాలు పొనక సమ్మక్క అన్నారు. గూడూరులో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎల్‌టీఆర్ భూములను ఆదివాసీలకు పంచాలంటూ కోర్టు ఇచ్చిన తీర్పును రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే ఇట్టి భూములను పంచకపోతే రెవెన్యూ అధికారులు ఆదివాసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. 9వ తేదీన ప్రపంచ ఇదివాసీ దినోత్సవ సందర్భంగా అంగడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నిర్వహించనున్న ర్యాలీ, మహా ప్రదర్శనలో ఆదివాసీ ఉద్యోగులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో జబ్బ లక్ష్మయ్య, కొటెం వీరస్వామి, ఈసం రామయ్య, ఎల్లయ్య, కొటెం శ్రీను, అశోక్, రేగ వీరస్వామి, అల్లం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

‘రైతులకు తప్పనిసరిగా బిల్లులివ్వాలి’

గూడూరు : మండలంలోని ఫర్టిలైజర్ షాపుల యజమానులు రైతులకు విక్రయించే పురుగుల మందుల బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి అల్లె రాకేష్ తెలిపారు. స్టాక్ ఆర్డర్ రిజిస్టర్ విధిగా నమోదుచేయాలని, రైతులు కూడా రసీదులు అడిగి తీసుకోవడంతో పాటు డీలర్ సంతకం ఉందా...లేదా అన్నది చూసుకోవాలన్నారు. షాపు యజయానులు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

డీటీఎఫ్ జిల్లా నూతన కమిటీ


జాన్‌నాయక్, భాస్కర్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా జాన్ నాయక్, భాస్కర్ నియమితులయ్యారు. వీరితోపాటు ఉపాధ్యక్షులుగా ఎన్.ఉపేందర్‌రెడ్డి, కె.నిర్మల, ఎన్.సమ్మయ్య, కార్యదర్శులుగా బి.రామచంద్రు, జి.రమేష్, ఆర్.రాము, బి.యాకూబ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్.సుమన్, బి.సులోచన, బి.మోతీలాల్, బి.రవి ప్రసాద్, కన్వీనర్‌గా ఎం.భీముడు, సభ్యులుగా వి.ప్రభాకర్, బి.విజయలను ఎన్నుకున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు వెల్లడించారు.

‘అప్‌ప్లాట్‌ఫాంపై టికెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలి’

కేసముద్రం : కేసముద్రం రైల్వేస్టేషన్‌లోని అప్ ప్లాట్‌ఫాంపై టికెట్‌కౌంటర్ లేక ఇబ్బందులు పడుతున్నారని బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ మండల కన్వీనర్ జంగేటి కొమురయ్యాయాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసముద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ డౌన్ ప్లాట్‌ఫాంపై టికెట్ కౌంటర్ ఉండడంతో వృద్ధులు టికెట్ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అప్‌ప్లాట్‌ఫాంవైపు టికెట్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

‘రైతు సదస్సును విజయవంతం చేయాలి’

నెల్లికుదురు: నిజామాబాద్ జిల్లాలో టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 10న నిర్వహించనున్న రైతు సదస్సును విజయవంతం చేయాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు బిక్కు నాయక్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రైతు సదస్సుకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి 10 బస్సులలో తరలి వెళ్లాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ ఛైర్మన్ జిలుకర యాలాద్రి, వెన్నాకుల శ్రీను, పరిపాటి వెంకట్‌రెడ్డి, యాసం రమేష్, యాదగిరిరెడ్డి, తిర్మల్ తదితరులు పాల్గొన్నారు.

‘రైతులకు డబ్బులు చెల్లించడంలో నిర్లక్ష్యం’

కేసముద్రం : వ్యవసాయ మార్కెట్‌లో రైతులను మోసం చేసి ఉడాయించిన వ్యాపారి బాధితులకు డబ్బులు చెల్లించడంలో మార్కెట్ పాలకమండలి నిర్లక్ష్యం వహిస్తోందని అఖిలపక్షం నాయకులు ఆరోపించారు. రెండు నెలలు అవుతున్నా నేటికీ పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించడంలో విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనా రైతులందరికీ నగదు చెల్లించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపట్టనున్నట్లు నాయకులు గుగులోత్ దస్రూనాయక్, ఎలగలబోయిన వెంకన్న, బండారు దయాకర్, మార్తినేని పాపారావు, తోట భిక్షపతి, కంచ వెంకన్న, శివారపు శ్రీధర్ తెలిపారు.

తీజ్ ఉత్సవాలకు ఆర్థిక సాయం

గూడూరు: గూడూరులో బంజారాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తీజ్ ఉత్సవాలకు ఖమ్మం జిల్లాలో ఎస్సైగా పనిచేస్తున్న కాశీరాం, రీచ్ బ్రాండ్‌బ్యాండ్ యజమానులు మోధీన్, హుస్సేన్‌లు రూ.25 వేల ఆర్థిక సాయాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వాంకుడోత్ భరత్‌నాయక్, ఆంగోత్ ధర్మనాయక్, బానోత్ రామన్ననాయక్, భూక్య సురేష్‌నాయక్, వాంకుడోత్ కటార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు

మహబూబాబాద్ క్రైం : జిల్లాకు చెందిన ప్రతిభావంతులైన హోంగార్డుల పిల్లలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నట్లు జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. ఈ ఏడాది పదో తరగతిలో ఉన్నత స్థాయి గ్రేడింగ్ పొందిన హోంగార్డుల పిల్లలు ఎం.హరిప్రసాద్, ఎన్.రఘూన్సీ, జి.జయప్రకాష్, జె.చరణ్‌శ్రీనాథ్, కె.లక్ష్మీప్రసన్నలను మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఆయన అభినందించారు. అనంతరం వారందరికీ మెరిట్ స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఇలాగే విద్యలో రాణిస్తూ సొంత కాళ్లపై నిలబడేలా ఉద్యోగాలు సంపాదించుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. మెరిట్ విద్యార్థులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


విద్యార్థినికి మెరిట్ స్కాలర్‌షిప్ అందిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

12న జనబంధు సామాజిక సేవా సంఘం ఆవిర్భావ సభ

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ఈ నెల 12న జనబంధు సామాజిక సేవా సంఘం ఆవిర్భావ సభను నిర్వహిస్తున్నట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వేముల అయోధ్య రామయ్య మంగళవారం తెలిపారు. జిల్లా కేంద్రంలోని పూసపల్లి రోడ్డులోనున్న గూడ అంజయ్య ప్రాంగణంలో జనబంధు సామాజిక సేవా సంఘం ఆవిర్భావ సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా జానపద కళలు, సాహిత్య పరిశోధకుడు డాక్టర్ జయధీర్ తిరుమళ్‌రావు, ప్రముఖ కవి సీతారాం హాజరుకానున్నట్లు వెల్లడించారు. కవులు, కళాకారులు, ప్రజాస్వామిక వాదులు, సామాజిక వేత్తలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

బోరుమంటున్నారు

శిథిలావస్థకు చేరిన చేతి పంపులు
తాగునీటి సమస్య జటిలం


పోనుగోడు శివారు చిర్రకుంటలో ఇసుకలో పూడుకుపోయిన బోరు

గూడూరు రూరల్ : గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో చేతి పంపులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రభుత్వ బోర్లను ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించినా, ఇసుకలో పూడుకుపోయినా పట్టించుకునేవారే కరువయ్యారు. బోర్ల మరమ్మత్తుల్లో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

గూడూరు మండలంలో 21 గ్రామాలు ఉండగా 200కు పైగా గిరిజన గ్రామాలు, గూడాలు, తండాలున్నాయి. ఈ ప్రాంత వాసుల తాగునీటి అవసరాలను తీర్చేందుకు సుమారు 200పై చిలుకు బోర్లున్నాయి. ఇందులో 150 బోర్లు ఏదో ఒక సమస్యతో పని చేయడం లేదు. దీంతో వర్షాకాలంలోనే తాగునీటి ఎద్దడి నెలకొంది. గ్రామాల్లో నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు తాగు నీటిని అందించాల్సిన అధికార యంత్రంగం నిర్లక్ష్యం వహిస్తోంది.

నీటికిట్లపై నిర్లక్ష్యం....

తాగునీటి నాణ్యతను పరీక్షించేందుకు ప్రభుత్వం అందించిన నీటి కిట్ల వినియోగంపై అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తోంది. క్రమం తప్పకుండా నీటి పరీక్షలు చేయాల్సి ఉన్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. దీంతో మండలంలోని వివిధ ప్రాంతల్లో కలుషిత నీటిని తాగి అనేక మంది రోగాల భారిన పడుతున్నారు. సురక్షితమైన మంచినీటిని ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వాటర్ కిట్లను అధికారులు మూలన పడేస్తున్నారు. గ్రామ పంచాయతీలకు కిట్లను అందిస్తే, వాటిని క్షేత్రస్థాయి సిబ్బంది పట్టించుకున్న దాఖలాలు లేవు. సీజన్‌లో ఒక గ్రామ పంచాయతీ పరిధిలోని రెండు శివారు గ్రామల్లో నీటి పరిక్షలు నిర్వహించాలన్న నిబంధనలను అధికారులు అటకెక్కించారు. ఈ కిట్లద్వారా చేతిపంపులు, బోర్లు, తాగునీటి పథకాల నీటిని పరీక్షించాలి. దీంతో లక్షలాది రూపాయల విలువచేసే కిట్లు మూలకుపడ్డాయి.

పట్టించుకునేవారేరీ...

జాతీయ గ్రామీణ తాగునీటి నాణ్యత పరిశీలన, పరిరక్షణ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ఫీల్డ్‌టెస్ట్ కిట్‌తో ప్రతీ ఆరు నెలలకు ఒకసారి రసాయన పరీక్షలు, మూడు నెలలకు ఒకసారి సూక్ష్మక్రిముల పరిమాణాన్ని పరీక్షించాల్సి ఉంటుంది. ఈ విధానంపై అధికారులు, గ్రామ కార్యదర్శులకు, అంగన్‌వాడి తదితర సిబ్బందికి తూతూమంత్రంగా శిక్షణనిచ్చారని ఆరోపణలున్నాయి. గ్రామస్థాయిలో తాగునీటి బోర్ల సమస్యను పరిష్కరించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారుల మధ్య సఖ్యత కుదరటం లేదన్న ఆరోపణలున్నాయి. వేసవికాలంలో హడావిడి చేసే అధికారులు తర్వాత ఆ సమస్యను పరిష్కరించేందుకు దృష్టి కేంద్రీకరించడం లేదు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శలు వస్తున్నాయి. గ్రామాల్లో ఒకరిద్దరు బోర్లను ఆక్రమించుకుంటుండగా, మరికొందరు అభివృద్ధి, ఇతర పనుల నిమిత్తం బోర్లను మూసివేస్తున్నా పట్టించుకోనే వారు కరువయ్యారు.

సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

10 నుంచి 18 వరకు జిల్యా వ్యాప్తంగా వేడుకలు
గోపా జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

మహబూబాబాద్ టౌన్: గోల్కొండ నవాబును ఎదిరించి బహుజనుల జెండాను ఎగురవేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఊరురా నిర్వహించాలని గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) జిల్లా అధ్యక్షుడు బిక్కి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సామన్యగౌడ కుటుంబంలో జన్మించి అట్టడుగు వర్గాల రాజ్య విస్తరణకు వారిని ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనత సర్వాయి పాపన్నదేనన్నారు. మహబూబాబాద్‌లో మంగళవారం నిర్వహించిన గోపా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు.

10 నుంచి మండల కేంద్రాల్లో జయంతోత్సవాలు

సర్ధార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు ఆసంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 10న ఉదయం పెద్ద వంగర, మధ్యాహ్నం దంతాలపల్లి, 11న ఉదయం గార్ల, మధ్యాహ్నం బయ్యారం, 12న ఉదయం కేసముద్రం, 14న ఉదయం నర్సింహులపేట, మధ్యాహ్నం చిన్నగూడూరు, 15న ఉదయం మరిపెడ, మధ్యాహ్నం కురవి, డోర్నకల్, 16న ఉదయం పెద్దగూడూరు, మధ్యాహ్నం గంగారం, కొత్తగూడ, 17న ఉదయం నెల్లికుదురు, చివరి రోజైన 18న ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని మానుకోట, 11గంటలకు తొర్రూరు డివిజన్ కేంద్రంలో పాపన్న జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, కోశాధికారి సమ్మెట వెంకన్న, రమేష్, సుభాష్, శ్రీనివాస్, నాగార్జున పాల్గొన్నారు.

‘సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి’


నెల్లికుదురులో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

నెల్లికుదురు: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ టీఎస్‌యూటీఎఫ్, ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా నాయకడు మిత్తింటి శ్రీనివాసులు, టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎర్ర వెంకన్న మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 10 మండల కేంద్రాలలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సీపీఎస్‌ను అమలుపరిచే 653, 654, 655 జీవోలను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ ధర్నాలో ఉపాధ్యాయులందరు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఉప్పలయ్య, దర్గాహుస్సేన్, శ్రీనివాస్, బాలు, ఆశయ్య, జంపన్న, సంపత్‌రెడ్డి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

‘నాన్‌ట్రైబల్‌కు ఇచ్చిన పట్టాదార్ పాస్‌పుస్తకాలు రద్దుచేయాలి’

గూడూరు: గూడూరు రెవెన్యూ అధికారులు నాన్ ట్రైబల్‌లకు ఇచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకాలను రద్దుచేసి అట్టి భూములను ఆదివాసీలకు పంచాలని మన్యసీమ పరిరక్షణ సమితి (డోలుదెబ్బ)జిల్లా అధ్యక్షురాలు పొనక సమ్మక్క అన్నారు. గూడూరులో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎల్‌టీఆర్ భూములను ఆదివాసీలకు పంచాలంటూ కోర్టు ఇచ్చిన తీర్పును రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే ఇట్టి భూములను పంచకపోతే రెవెన్యూ అధికారులు ఆదివాసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. 9వ తేదీన ప్రపంచ ఇదివాసీ దినోత్సవ సందర్భంగా అంగడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నిర్వహించనున్న ర్యాలీ, మహా ప్రదర్శనలో ఆదివాసీ ఉద్యోగులు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో జబ్బ లక్ష్మయ్య, కొటెం వీరస్వామి, ఈసం రామయ్య, ఎల్లయ్య, కొటెం శ్రీను, అశోక్, రేగ వీరస్వామి, అల్లం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పట్టణ కేంద్రంలో బాంబు స్క్వాడ్ తనిఖీలు


వేలిముద్రల పరికరంతో అనుమానితులను పరిశీలిస్తున్న ఎస్సై రమణమూర్తి

తొర్రూరు: వినాయక చవితి సమీపిస్తున్నందున ముందస్తుగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలో వివిధ ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్‌తో ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై డి.రమణమూర్తి తెలిపారు. నేరస్థులను గుర్తించే వేలిముద్రల పరికరాన్ని తొర్రూరుకు అందించడంతో అనుమానితుల వేలిముద్రలను సేకరించి తరువాత వారిని వదిలివేయడం జరిగిందన్నారు. దొంగతనాల నివారణ కోసం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాంబ్ స్క్వాడ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

పైలేరియా, నులిపురుగుల మందుల పంపిణీపై అవగాహన

దంతాలపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పైలేరియా, నులిపురుగుల మందుల పంపిణీపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. మండలంలోని 21 గ్రామాల్లో పైలేరియా వ్యాధికి రెండు సంవత్సరాల లోపు పిల్లల నుంచి 65 ఏళ్ల ఉన్న వారికి డీఈసీ మాత్ర ఇవ్వాలన్నారు. నులిపురుగు నివారణ కోసం రెండు సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల వరకు పిల్లలకు ఒక మాత్ర ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వైద్యుడు సీతారాంరాజు, సీహెచ్‌వో బాలాజీనాయక్, సూపర్‌వైజర్లు వెంకన్న, కాంతమ్మ, సత్యనారాయణ పాల్గొన్నారు.

‘మొక్కలను నాటి వాటిని సంరక్షించాలి’

నర్సింహులపేట: మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటి సంరక్షణ చర్యలు అంతే ముఖ్యమని బాలవికాస మండల కోఆర్డినేటర్ సుకన్య అన్నారు. మంగళవారం మండలంలోని వంతడుపల గ్రామంలో సర్పంచ్ సోమక్క పర్యవేక్షణలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిచ్చు, ఎంపీఎల్ జానయ్య, కిషన్‌రావు, వెంకటేశ్వర్లు, జగతి, కోటమ్మ, డీపీలు రాములు, నీరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు జలాభిషేకం

దంతాలపల్లి: మండల కేంద్రంలో మంగళవారం ముత్యాలమ్మ తల్లికి జలాభిషేకం నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ కిషన్‌నాయక్, విగ్రహ దాత వెంకన్న తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ

దంతాలపల్లి: మండలంలోని వేములపల్లి యూపీఎస్‌లో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 5వేల విలువ గల నోట్స్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు తాళ్ల మహిపాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం. శ్యామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘నిర్మాణంలో నాణ్యత లోపిస్తే బిల్లులు నిలిపివేస్తాం’

దంతాలపల్లి: ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంజూరు చేసిన లేబర్‌గది నిర్మాణంలో నాణ్యత లోపిస్తే బిల్లులను నిలిపివేస్తామని స్టేట్ మెడికల్ సర్వీస్ ఇన్‌ఫ్రాక్చర్ డెవలప్‌మెంట్ డీఈఈ ఎ.సామెల్ అన్నారు. మంగళవారం పీహెచ్‌సీలో నిర్మిస్తున్న లేబర్ గదిని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రూ.12.5లక్షలతో గదిని నిర్మిస్తున్నారని, అక్టోబర్‌లోపు నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఏఈఈ శశిధర్ పాల్గొన్నారు.

హోంగార్డు పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు


విద్యార్థినికి మెరిట్ స్కాలర్‌షిప్ అందిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి

మహబూబాబాద్ క్రైం : జిల్లాకు చెందిన ప్రతిభావంతులైన హోంగార్డుల పిల్లలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నట్లు జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. ఈ ఏడాది పదో తరగతిలో ఉన్నత స్థాయి గ్రేడింగ్ పొందిన హోంగార్డుల పిల్లలు ఎం.హరిప్రసాద్, ఎన్.రఘూన్సీ, జి.జయప్రకాష్, జె.చరణ్‌శ్రీనాథ్, కె.లక్ష్మీప్రసన్నలను మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఆయన అభినందించారు. అనంతరం వారందరికీ మెరిట్ స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఇలాగే విద్యలో రాణిస్తూ సొంత కాళ్లపై నిలబడేలా ఉద్యోగాలు సంపాదించుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. మెరిట్ విద్యార్థులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ మల విసర్జన రహితంగా 25వవార్డు

ప్రకటించిన ఇన్‌చార్జి కమిషనర్ భాస్కర్‌రావు

మహబూబాబాద్ టౌన్: పట్టణంలో బహిరంగ మల విసర్జన రహిత వార్డుగా 25వ వార్డును ఇన్‌చార్జి కమిషనర్ భాస్కర్‌రావు మంగళవారం ప్రకటించారు. పట్టణ పరిధి లోని 28 వార్డుల్లో 2840 గుర్తించగా అందులో మంగళవారం నాటికి 1546 మరుగుదొడ్లను పూర్తి చేసి 60శాతం లక్ష్యాన్ని చేరుకున్నామన్నారు. 25 వార్డు పరిధిలో 50 గుర్తించి 100శాతం పూర్తిచేసి తొలి బహిరంగ మలవిసర్జన రహిత వార్డుగా ఎంపికైందన్నారు. ఇందుకు కృషి చేసిన ఇన్‌చార్జి కమిషనర్, ఆర్డీవో భాస్కర్‌రావు, ఏఈ ఉపేందర్‌లకు వార్డు కౌన్సిలర్ చలమల నారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

రైతు సంక్షేమానికి సీఎం కృషి

సీమాంధ్ర పాలనలో మోటర్ల మరమ్మతులకే రూ.వేల ఖర్చు

10న రైతు బహిరంగ సభను జయప్రదం చేయండి

ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ టౌన్ : రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిషలు శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. తెలంగాణ సర్కార్ రైతు పక్షపాతి ప్రభుత్వమన్నారు. మహబూబాబాద్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తూ గిట్టుబాటు ధర కల్పించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విజయవంతమైందన్నారు. గత సీమాంధ్ర పాలనలో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకపోవడంతో వ్యవసాయ మోటర్లు కాలి రైతులు పండించిన పంటంతా మోటర్ల మరమ్మతులకే సరిపోయేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం చేయని ప్రతిపక్షాలు సీఎంపై విమర్శలు చేస్తూ కాలం వెల్లబుచ్చుతున్నారని ఎద్దేవా చేశారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

రేపటి రైతు బహిరంగ సభను జయప్రదం చేయండి..

నిజామాబాద్ జిల్లాలో ఈ నెల 10న జరుపతలపెట్టిన రైతు బహిరంగ సభకు వేలాదిగ తరలివచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మద్దతు ప్రకటించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. నిజామాబాద్ పోచంపాడు ప్రాజెక్టు వద్ద జరుపతలపెట్టిన ఈ సభకు రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. పోచంపాడు ప్రాజెక్టు నుంచి మేటిగడ్డ, నందిఅన్నారం, సందిల్లా మీదుగా ఎస్సారెస్పీ కాల్వల ద్వారా 99కిలోమీటర్లమేరా జలాలు అందిస్తున్నట్లు చెప్పారు. తద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లా రైతాంగానికి మేలు జరుగుతుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు రూరల్ మండలాలు, అర్బన్ మండలం నుంచి 50బస్సుల్లో తరలిపోయేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రెండు గ్రామాలకు కలిపి ఒక్క బస్సును కేటాయించామన్నారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు మార్నెని వెంకన్న, డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, రమేష్, చిట్టోజు రవీంద్రాచారి, గోగుల మల్లయ్య, డోలి లింగుబాబు, గడ్డం అశోక్, నిమ్మల శ్రీను, తేళ్ల శ్రీను, బానోత్ రాజేష్, భూక్య లక్ష్మి, చెట్ల జయశ్రీ, ఇబ్రహీం, ఆదీల్‌పాషా, గోగుల రాజు, పెద్దివెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం లేక విద్యార్థుల ఇబ్బందులు

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న మల్యాల గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యాదవ సంఘం జిల్లా నాయకులు చేవూరి గణేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మల్యాల గ్రామానికి సమీపంలో సుమారు 30 తండాలు ఉన్నాయని, ప్రతీ రోజు గ్రామం, తండాల నుంచి జిల్లా కేంద్రానికి వివిధ పనులకు, విద్యా సంస్థలకు వెళ్లాలంటే రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం కోసం డిపో అధికారులకు విన్నవించినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే అధికారులు స్పందించి మల్యాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.

మొక్కలను పెంచితేనే భావితరాలకు మనుగడ

జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యుడు వెంకన్న

మహబూబాబాద్ టౌన్: అంతరించి పోతున్న అడవుల స్థానంలో మొక్కలను నాటి వాటిని పెంచితేనే భావితరాలకు మనుగడ ఉంటుందని జీవవైవిధ్యయాజమాన్య కమిటీ సభ్యుడు దైద వెంకన్న అన్నారు. పట్టణంలో జీవవైవిధ్య యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో గాంధీపురంకు చెందిన రైతు చెల్లాల వెంకటాద్రి, కురవి రైతులు శంకరయ్య, నవీన్‌లకు గురువారం 300 మామిడి మొక్కలను పంపిణీ చేశారు.

మానవ మనుగడకు చెట్లే ఆధారం...

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : మానవ మనుగడకు చెట్లే ఆధారమని ఎస్టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకల మల్లయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతీ పాఠశాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించి వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలన్నారు. హరితహారంలో భాగంగా వెంకటేశ్వరబోడ్ పాఠశాలలో మొక్కలు నాటారు. మొక్కలను రక్షించే బాధ్యతను పాఠశాల విద్యార్థులకు అప్పగించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నమ్మ, షాహీన, అప్సర, గోపి, విమల, కళ్యాణి విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పరపల్లి ఊర చెరువులో అక్రమంగా మట్టి తరలింపు

కేసముద్రం : మండలంలోని ఉప్పరపల్లి ఊరచెరువులో మూడు రోజులుగా అక్రమంగా మట్టిని తవ్వుతూ తరలిస్తున్నారు. స్టేషన్ కేసముద్రానికి చెందిన ఒక జేసీబీ యజమాని గ్రామంలో అంతర్గత రోడ్డు కోసం మట్టిని తవ్వేందుకు గ్రామపంచాయతీ నుంచి అనుమతి పొందాడు. ఈ అనుమతిని ఆసరా చేసుకుని సుమారు 200 ట్రిప్పుల మొరాన్ని స్టేషన్ కేసముద్రంలో విక్రయించాడు. ఇదంతా జరుగుతున్నా అటు రెవెన్యూ, ఇటు జీపీ పాలకులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ దత్తత గ్రామంలో ఈ అక్రమ మట్టి విక్రయాలు జరుగుతుండడంతో గ్రామస్తుల నుంచి భిన్నాభిప్రాయాలు వస్తున్నాయి. ఈ విషయంపై తహసీల్దార్ యోగీశ్వర్‌రావును వివరణ కోరగా మట్టి తవ్వకుని అమ్ముకునేందుకు ఎలాంటి అనుమతులు లేవని, ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.


ఊరచెరువులో అక్రమంగా మట్టిన తవ్వడంతో ఏర్పడిన గొయ్యి

షెడ్యూల్డ్ కులాల రుణాల గడువు పొడగింపు

మహబూబాబాద్ టౌన్ : 2017-18 వార్షిక ప్రణాళికలో షెడ్యూల్డ్ కులాల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో రుణాల కోసం దరఖాస్తు చేసుకునే గడువును ప్రభుత్వం ఈ నెల 15 వరకు పొడగించినట్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు రాజు తెలిపారు. షెడ్యూల్డ్ కులాలకు చెదిన వారు రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సదవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగ చేసుకోవాలని సూచించారు.

డీసీఆర్బీ సీఐ వరంగల్ కమిషనరేట్‌కు బదిలీ

మహబూబాబాద్ క్రైం : జిల్లా పోలీసు కార్యాలయంలో డీసీఆర్బీ సీఐగా పని చేస్తున్న సంతోష్ వరంగల్ కమిషనరేట్‌కు బదిలీ అవుతున్నట్లు తెలియవచ్చింది. పోలీస్ వర్గాల సమాచారం మేరకు జిల్లా ఆవిర్భావంతో ఎస్పీతో పాటు కేటాయించిన డీసీఆర్బీ విభాగం సీఐగా సంతోష్ మహబూబాబాద్‌కు వచ్చారు. అప్పటి నుంచి విధులు నిర్వహిస్తున్న సంతోష్ తాజాగా వరంగల్ కమిషనరేట్‌కు బదిలీ అయినట్లు పోలీస్ వర్గాల ద్వారా తెలుస్తోంది.


మత్స్యశాఖ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

'హోల్‌సేల్ చేపలమార్కెట్ ఏర్పాటు చేయాలి'

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలో హోల్‌సేల్ చేపల మార్కెట్ ఏర్పాటు చేయాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొడుగు శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాట భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా మత్స్యశాఖ అధికారి డి.ఆంజనేయస్వామికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో 139 సహకార సంఘాలు ఉన్నాయన్నారు. అందులో పది వేల మంది మత్స్యకారులు సభ్యులుగా ఉన్నారన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీని నేరుగా మత్స్యకారులకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జిల్లాలో చెరువులు, కుంటల్లో 4.3 కోట్ల చేపపిల్లలను పోసేందుకు సిద్ధంగా ఉన్నామని మత్స్యశాఖ అధికారి తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని చెరువులకు ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా మత్స్య సహకార సంఘాలకు చేపపిల్లలను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకన్న, నాయకులు పాండవుల మల్లయ్య, చెన్నబోయిన లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, కుమారస్వామి పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ అధికారులకు వైద్య పరీక్షలు

మహబూబాబాద్ క్రైం : జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులకు, సిబ్బందికి గాంధీజీ రీసెర్చ్ ఫౌండేషన్, ఆరోగ్యమిత్ర ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బీఎంఐ టెస్టులు, షుగర్, బీపీలతో పాటు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో బిజీగా ఉండే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ రాంచందర్, ఆర్ఐ నర్సయ్య, ఆర్ఎస్ఐ గోవిందరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతురాజ్యం ఆధ్వర్యంలో కూరగాయల విక్రయాలు

హాట్ కేకుల్లా అమ్ముడైన సరుకులు

కేసముద్రం : రైతురాజ్యం ఆధ్వర్యంలో దళారుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల నుంచి సరుకులు కొని తక్కువ ధరలకు కేసముద్రంలో మంగళవారం విక్రయించారు. మార్కెట్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో కూరగాయలు హాట్‌కేకుల్లా అమ్ముడయ్యాయి. టమాట, బీరకాయ, దొండకాయ, కాకరకాయ, గోరుచిక్కుడు, పచ్చిమిర్చి, క్యాబేజిలను ఇక్కడ విక్రయించారు. టమాట రూ.40లకు విక్రయించడంతో కొద్దినిమిషాల్లోనే అయిపోయాయి. సంస్థ అధ్యక్షుడు కళ్లెం ఉపేందర్ రెడ్డి సారథ్యంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో బయటి మార్కెట్ కంటే కిలోకు రూ.5 తక్కువ ధరతో విక్రయిస్తామని నిర్వాహకుడు డి.యాకయ్య తెలిపారు. బుధ, గురువారాల్లోనూ విక్రయ కేంద్రం ఏర్పాటు చేస్తామని ఆయన వెల్లడించారు.

మధుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

● ఎన్డీ రీజినల్ కమిటీ సభ్యుడు ఐలయ్య ● ఎన్డీ ఆధ్వర్యంలో ర్యాలీ, దిష్టిబొమ్మ దగ్ధం

మహబూబాబాద్ రూరల్ : సీపీఐ ఎంఎల్ రీజినల్ కమిటీ సభ్యుడు అవునూరి నారాయణ స్వామి అలియాస్ మధుపై పెట్టిన రాజద్రోహం, అక్రమ కేసులను ఎత్తివేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రీజినల్ కమిటీ సభ్యుడు గౌని ఐలయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయం నుంచి వివేకనంద సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో టీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండి అనేక ఉద్యమాలు, పోరాటాలు చేశామన్నారు. న్యూడెమోక్రసీ పార్టీ నేతలపై అక్రమ కేసులు పెట్టి నిర్బంధాలకు గురిచేయడం హేయమైన చర్య అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అటవీసంపదను కార్పొరేట్ కంపెనీలకు దారదత్తం చేయాలన్న కుట్రలో భాగంగా న్యూడెమోక్రసీని టార్గెట్ చేస్తున్నారని విమర్శించారు. మధుపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి ఏజెన్సీలో కూంబింగ్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్డీ నాయకులు జడల సత్యనారాయణ, ఎస్‌కే.బాబన్న, నందగిరి వెంకటేశ్వర్లు, ఉకే పద్మ, సాయన్న, చక్రు, పరికి రత్నం, ఉమగాని సత్యం, సూర్యం, రామడుగుల శ్యామల, మీనమ్మ, మధు, వీరభద్రం, మురళి, సమ్మన్న పాల్గొన్నారు.



వివేకనంద సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎన్డీ నేతలు

పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

తొర్రూరు: పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతు మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆసంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి వెల్పుల రమేష్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత వంద రోజుల్లోనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని చేప్పి మాట తప్పడం సరికాదన్నారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు కాలయాపన ధోరణితో వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చలి వెంకన్న, జగన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించడమే ధ్యేయం

ఎమ్మెల్యే రెడ్యానాయక్


రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రెడ్యా

నర్సింహులపేట: డోర్నకల్ నియోజకవర్గంలోని అన్నిగ్రామాలకు, శివారు తండాలకు పక్కా రోడ్డు సౌకర్యం కల్పించడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మండల కేంద్రం శివారు రామన్నగూడెం క్రాస్ రోడ్డు నుంచి కురవి మండలం జంగిలిగొండ క్రాస్ రోడ్డు (పదిహేను కిలోమీటర్లు) వరకు రూ.15 కోట్ల వ్యయంతో రోడ్డు విస్తరణ పనులను మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 45 రోడ్ల మరమ్మతుకు రూ.100 కోట్ల నిధుల కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపగా 25 బీటీ రోడ్ల నిర్మాణానికి రూ. రూ.40 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి మరో రూ.10 కోట్లు మంజూరు చేసి అంతర్గత రోడ్ల నిర్మాణానికి కేటాయిస్తామన్నారు. మిషన్ భగీరథ పథకంలో నియోజకవర్గ వ్యాప్తంగా 510 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల నిర్మాణానికి రూ.100 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.

ఈ నెల 10న జరిగే పోచంపాడు బహిరంగ సభకు డోర్నకల్ నుంచి రెండు వేల మంది రైతులు తరలిరావాలన్నారు. రాజకీయ మనుగడ కోసం కొందరు ప్రతిపక్షపార్టీల నాయకులు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టేకుల యాదగిరిరెడ్డి, జడ్పీటీసీ ధర్మారపు వేణు, కాలసాని దామోదర్ రెడ్డి, మైదం దేవేందర్, మందుల ఎల్లయ్య, రాంరెడ్డి, ఎమ్డీ ఖాజామియా, మిరియాల వెంకన్న, గుజి వీరస్వామి పాల్గొన్నారు.

విధి వంచితుడు నారాయణ

ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు



చిన్నగూడూరు : వృద్ధ్యాప్యం సమీపిస్తున్న తరుణంలో ఇద్దరు కుమారులు మరణించడం.. భార్య తీవ్రమైనా అనారోగ్యంతో రోగిగా మారి మంచం పట్టడం.. దీనికి తోడు (కులవృత్తి)నాగళ్ల పని చేస్తుండగా కాలుకు గాయం అయి సెప్టిక్ అవడంతో వైద్యులు కాలుతొలగించడంతో నారాయణ విదివంచితుడయ్యాడు. ఒకప్పుడు ఉమ్మడి జిల్లాల్లో కార్పేంటర్‌గా, తాపీ మేస్త్రీగా పనిచేస్తు వందలాది మందికి పని నేర్పించి ఉపాధి బాట చూపించిన ఆయన నేడు ధీనవస్థలో జీవితం గడుపుతున్నాడు. మండల కేంద్రానికి చెందిన పత్తిపాక నారాయణ గత కొంతకాలంగా మేస్త్రీగా వందలాది ఇండ్లను నిర్మించాడు.వృద్ధాప్యం సమీపిస్తున్న సమయంలో ఇద్దరు కుమారులు మృత్యువాత పడ్డారు. పుత్రశోకం నుంచి కోలుకోకముందే భార్య యాదమ్మ వ్యాధులతో మంచాన పడడంతో పలుమార్లు ఆపరేషన్‌లు చేయించి అప్పుల పాలయ్యాడు. వికలాంగుడిగా ఇంటివద్దే కులవృత్తి చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆరోగ్యం సహకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రభుత్వం ట్రైసైకిల్‌తో పాటు ఆర్థిక తోడ్పాటు కల్పించి ఆదుకోవాలని కోరుతున్నాడు.

'గత పాలకుల నిర్లక్ష్యంతోనే సాగునీటి ఇబ్బందులు'


సమావేశంలో మాట్లాడుతూన్న మాజీ ఎమ్మెల్యే సత్యవతి రాథోడ్

దంతాలపల్లి: ఆంధ్ర పాలకుల నిర్లక్ష్యంతోనే తెలంగాణలో సాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యాయని మాజీ ఎమ్మెల్యే సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆమె విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతు డోర్నకల్ నియోజకవర్గం చివరి ఆయకట్టు కావడంతో ఎస్సారెస్పీ జలాలు రైతాంగానికి అందడం లేదన్నారు. దీంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సారెస్పీ కెనాల్స్ ద్వారా నియోజకవర్గంలోని ఆరు మండలాలలోని 58వేల ఎకరాలకు నీళ్ల అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. డీబీఎం 60 ద్వారా దంతాలపల్లి, మరిపెడ, నర్సింహులపేట, డీబీఎం 48 ద్వారా డోర్నకల్, కురవి మండలాలకు ఎస్సారెస్పీ నీళ్ల రానున్నాయన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకుడు కొమ్మినేని రవిందర్, బండ బిక్షంరెడ్డి, పర్శయ్య, వెంకన్న, వెంకటనారాయణ, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి, అర్జున్, గిండా, రమేష్ పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

తొర్రూరు: ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని టీపీటీఎఫ్ మండల కార్యదర్శి కొలుపుల శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో సీపీఎస్‌కు వ్యతిరేకంగా రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, హేమాద్రి, పవన్, గోపి పాల్గొన్నారు.

మరిపెడలో..

మరిపెడ: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తు బుధవారం జరిగే మహధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయసంఘాల ఐక్య పోరాట కమిటీ మండల నాయకులు రమేష్, ప్రభాకర్‌రావు, హెమ్లానాయక్, యమ్డీ అబ్దుల్ అజీజ్, మంగీలాల్, రాములు మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీపీటీఎఫ్, టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మార్సీ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈనెల 10న నిర్వహించే అవగాహన సదస్సు కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో క్రాంతికుమార్, వెంకటేశ్వర్లు, చంద్రారెడ్డి, సురేందర్‌గుప్తా, రాజు, విస్ణువర్ధన్‌రెడ్డి, వెంకట్రాంనర్సయ్య పాల్గొన్నారు.


నర్సింహులపేటలో కరపత్రాలు విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: సీపీఎస్‌విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల నాయకులు మండల కేంద్రంలో కరపత్రాలను విడుదల చేశారు.విధుమౌళి, నాగమల్లయ్య, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు: సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 10న యూటీఎఫ్, టీపీటీఎఫ్, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని ఆయా సంఘాల భాధ్యులు రమేష్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

గురుకుల పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

చిన్నగూడూరు: జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోలేపాక వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రచార ఆర్భాటానికి ఇస్తున్న ప్రాధాన్యం విద్యారంగానికి ఇవ్వడంలేదని ఆరోపించారు. గురుకుల పాఠశాలలు అద్దె గదుల్లో అసౌకర్యాల మధ్య కొనసాగుతున్నాయన్నారు. రిటైర్డు ఉద్యోగులను విధుల్లో తీసుకుని మొక్కుబడిగా తరగతులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. రెగ్యూలర్ ఉద్యోగులను నియమించాలని కోరారు. కార్యక్రమంలో గణేష్, మధు, వెంకటేష్, నరేష్,అశోక్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రెడ్యా సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిక

చిన్నగూడూరు: మండల కేంద్రానికి చెందిన వడ్డెర కుటుంబాలు మంగళవారం ఉగ్గంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ సమక్షంలో టీఆర్ ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు కృష్ణరెడ్డి, కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మన్న చన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ గొర్రెలు విక్రయిస్తే చర్యలు

మరిపెడ: ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలను విక్రయిస్తే కేసు నమోదు చేస్తామని పశువైద్యాధికారి రమేష్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొర్రెలను విక్రయిస్తే సభ్యుడిని, ఆసోసైటిని బ్లాక్ లిస్ట్‌లో పెడతామన్నారు. రామలింగస్వామి, ప్రభాకర్, దర్గయ్య, సత్యం, ఉపేందర్, వెంకన్న, లింగయ్య, చంద్రశేఖర్, అశోక్, యాదగిరి, పాల్గొన్నారు.

బోనాల పండుగ ఏర్పాట్లు పూర్తి

తొర్రూరు: పట్టణ కేంద్రంలో బుధవారం నిర్వహించే బోనాల పండుగ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సర్పంచ్ ధరావత్ రాజేష్‌నాయక్ తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్‌కాలనీ సమీపంలోని ముత్యాలమ్మ గుడి వద్ద పండుగ ఏర్పాట్లను తొర్రూరు సీఐ వి.చేరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బంది కలుగకుండా గ్రామపంచాయతీ వారు వసతులను కల్పించాలని కోరారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత పొనుగోటి సోమేశ్వర్‌రావు, ఎస్సై డి.రమణమూర్తి, ఎంపీపీ కర్నె సోమయ్య, ఉపసర్పంచ్ దొంగరి రేవతి శంకర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.


ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న పోలీసులు, ప్రజాప్రతినిధులు

ఫొటో గ్రాఫర్స్ మండల కమిటీ


సమావేశంలో మాట్లాడుతున్న షేక్ ఫకృద్దీన్

మరిపెడ: ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల కమిటీని ఎన్నుకున్నట్లు ఆసంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్ ఫకృద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా బాదావత్ వీరభద్రం, కార్యదర్శిగా బోడపట్ల లింగన్న, కోశాధికారిగా ఈరగాని అభిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాణిక్యరావు, డీవీఎస్ నర్సయ్య, నరేష్, ప్రవీణ్, రవి, హమీద్, శ్రీకాంత్, మధు, యాకన్న, రాజుల కృష్ణ, సోమయ్య, సునిల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

దంతాలపల్లి: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి చీకటి మహేష్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

'డీఎస్సీని సత్వరమే నిర్వహించాలి'



ఉప ముఖ్యమంత్రి కడియంకు వినతిపత్రం అందజేస్తున్న నిరుద్యోగ అభ్యర్థులు

వరంగల్ అర్బన ఎడ్యుకేషన్: టెట్ ఫలితాలు వెల్లడైన నేపథ్యంలో డీఎస్సీని సత్వరమే నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరిని డీఎస్సీ అభ్యర్థులు కోరారు. మంగళవారం హన్మకొండలోని ఆయన నివాసంలో డీఎస్సీ అభ్యర్థులు మర్యాద పూర్వకంగా కలిసి డీఎస్సీ నోటిఫికేషన్ వెలువర్చాలని వినతి పత్రం అందజేశారు. అయితే టెట్ ఫలితాలు వచ్చినందున డీఎస్సీ నిర్వహించే యోచనలో ప్రభుత్వముందని ఆయన హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కొత్త జిల్లాల గెజిట్ ఇవ్వనందున కోర్టులో న్యాయపరమైన సమస్యలు తలెత్తే అవకాశముందని అనుమానం వ్యక్తం చేసినట్లు వెల్లడించారు. అయితే ఈనెల 11న జరిగే విద్యాశాఖ సమావేశంలో డీఎస్సీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ నెల చివరి వారంలోగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని కడియం హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. కడియంను కలిసిన వారిలో తెలంగాణ డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం దరావత్ రవి, రామ్మోహన్ రెడ్డి, శ్రీనునాయక్, భాను, నరేష్, రవిదాస్, నవీన్, కోటేష్, శ్రీకాంత్, ప్రత్యూష, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంఎస్ఏ నిధులపై నేడు ఆడిట్

వరంగల్ అర్బన్ ఎడ్యుకేషన్: వరంగల్ అర్బన్ జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు గత విద్యా సంవత్సరం విడుదల చేసిన ఆర్ఎంఎస్ఏ నిధుల ఖర్చుల లెక్కలపై బుధవారం రాష్ట్ర అధికారులతో ఆడిట్ నిర్వహిస్తున్నట్లు డీఈవో ఎస్.శ్రీనివాసాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో నిధులు ఖర్చు చేసిన 135పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఖర్చులతో కూడిన సమస్త వివరాలతో జిల్లా కార్యాలయంలో హాజరుకావాలన్నారు. ఒక్క రోజు మాత్రమే ఈ ఆడిట్ ఉంటుందని, రాని యెడల హైదరాబాద్ కార్యాలయంలో సదరు యాజమాన్యాలు ఆడిట్ చేయించుకోవాల్సి ఉంటుందన్నారు.

120వ రోజుకు చేరిన టీకేటీయూ దీక్షలు

వర్షంలోనూ కొనసాగిన కార్మికుల నిరసనలు

కేయూ క్యాంపస్ (కాళోజీ జంక్షన్): కాకతీయ యూనివర్సిటీలో తెలంగాణ కాకతీయ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో కేయూ పరిపాలన భవనం ఎదుట సాగుతున్న రిలే దీక్షలు మంగళవారం వర్షంలోనూ సాగాయి. దీక్షలను అలువాల రాజు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలన్నారు. వర్సిటీ అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవరించడం సరికాదన్నారు. చిన్న ఉద్యోగులు సమస్యలు పరిష్కరించినప్పుడే వర్సిటీ అభివృద్ధి పథంలో సాగుతుందన్నారు. టీకేటీయూ అధ్యక్షకార్యదర్శులు మెట్టు రవి, సంగాల రాజమౌళి మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 11న పరిపాలన భవనం ఎదుట నిరసన, ఆందోళలు చేపడుతామని తెలిపారు. దీక్షల్లో వి.దేవేందర్, రమేష్, కె.మోహన్, విద్యాసాగర్, ఇ.రమేష్ కూర్చోగా చిరంజీవి, శివకుమార్, ఉప్పుల రాజు, శివశంకర్, శోభన్‌కుమార్, బొక్క మొగిళి, మెట్టు శ్రీను, శ్రీమన్, దయాకర్ తదితరులు సంఘీభావం ప్రకటించారు.

❖ సినిమాలు ❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్

దేవి: వాసుకి
ఎస్-2 సినిమాస్: గౌతమ్‌నంద, ఫిదా, నక్షత్రం, డున్‌కిర్క్, నిన్నుకోరి
వెంకట్రామ: నక్షత్రం
రాధిక: దర్శకుడు
రామ్: ఫిదా
లక్ష్మణ్: ముబారకన్ (హిందీ)
జెమిని స్క్రీన్-1: గౌతమ్‌నంద
జెమిని స్క్రీన్-2: నిన్నుకోరి
రామకృష్ణ: గ్రీన్‌కార్డ్

హన్మకొండ

అమృత: ఫిదా
అశోక: గౌతమ్‌నంద
శ్రీ విజయ: నక్షత్రం
శ్రీదేవి మాల్: నక్షత్రం, దర్శకుడు
శ్రీదేవి మాల్: ఫిదా, గౌతమ్‌నంద
శ్రీదేవి మాల్:

కాజీపేట

భవాని: ఫిదా
శాంభవి:గౌతమ్‌నంద

● మహబూబాబాద్

మహబూబాబాద్

ముకుంద్ : గౌతమ్‌నందా
లక్ష్మి : ఫిదా
వెంకట్రామ : నక్షత్రం
శ్రీనివాస : దర్శకుడు

కేసముద్రం

మోహన్ : నక్షత్రం

మరిపెడ

వెంకటేశ్వర: వైశాఖం
లక్ష్మి : ఫిదా
శాంతి : గౌతమ్‌నందా

డోర్నకల్

శ్రీలక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం

తొర్రూరు

రామకృష్ణ : ఫిదా
అశ్విని : గౌతమ్‌నంద
వెంకటేశ్వర : నక్షత్రం

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కదులుతున్న 'రేషన్' డొంక

ఇప్పటి వరకు 15లారీల బియ్యం తరలింపు

అధికారుల తనిఖీలతో వెలుగులోకి 'కొత్త' నిజాలు

తొర్రూరు ఎంఎల్ఎస్ పాయింట్‌లో రెండోరోజూ కొనసాగిన తనిఖీలు



తొర్రూరు సివిల్ సప్లయి గోదాంలో బియ్యం నిల్వలను పరిశీలిస్తున్న ఓఎస్డీ రాజేశం

తొర్రూరు(మహబూబాబాద్ జిల్లా) : తీగలాగితే రేషన్ దందా డొంక కదులుతోంది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు ఎంఎల్ఎస్ పాయింట్ కేంద్రంగా జరిగిన రేషన్ దందాలో తోడిన కొద్దీ అక్రమాలు బయటపడుతున్నాయి. అంతా కలసికట్టుగా వ్యవహారం సాగించినట్లు తెలుస్తోంది. పంపకాల్లో తేడా రావడంతోనే పంపిణీ బియ్యం తరలుతున్నాయంటూ అందులో కొంతమంది పోలీసులకు సమాచారం అందించినట్లు తెలుస్తోంది. ఈఘటనపై రాష్ట్ర సివిల్ సప్లయి టాస్క్‌ఫోర్స్ అధికారులు తొర్రూరు డివిజన్ కేంద్రం లో మంగళవారం రెండోరోజూ సివిల్ సప్లయి గోదాంలో తనిఖీలు నిర్వహించారు.

ఈసందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లయి టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీ బి.రాజేశం మాట్లాడుతూ మండలంలోని మాటేడు గ్రామంలో ఎస్.కృష్ణ పేరుతో మార్చి నెలలో సోమేశ్వర ట్రేడర్స్ రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ పొందిన అతను బిల్లులు, వే బిల్లులు పొంది ఇప్పటి వరకు 15లారీల బియ్యం ఇతర రాష్ట్రాలకు తరలించినట్లుగా ప్రాథమికంగా అంచనాకు రావడం జరిగిందన్నారు. మొత్తంగా 33,500 క్వింటాళ్లు విక్రయించినట్లుగా సమాచారం ఉందన్నారు. పూర్తిస్థాయిలో అవినీతిపై విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లారీని పోలీస్‌స్టేషన్ నుంచి ఎంఎల్ఎస్ పాయింట్‌కు తీసుకువచ్చి బియ్యాన్ని మళ్లీ గోదాంలో భద్రపరిచారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు ఎం.వి. పద్మానాభరెడ్డి, ఎల్.లక్ష్మారెడ్డి, ఎస్.లక్ష్మణ్‌రావు, సివిల్ సప్లయి డీటీ నారాయణరెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రస్తుత సమావేశాల్లోనే

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

రేపు అర్బన్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి

ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మల్లేష్ మాదిగ

వడ్డేపల్లి(హన్మకొండ): ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ మల్లేష్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం హన్మకొండ ఎన్జీవోస్ కాలనీలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పుట్ట రవి మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపజేసేందుకు ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు 10న వరంగల్ ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అర్బన్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నామని కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బచ్చలికూర వెంకటేశ్వర్లు, కిలికపోగు వెంకటేశ్వర్లు, కల్లెపల్లి ప్రణయ్, ఆరెపల్లి పవన్, దామెర కరుణ, కొండేటి సారంగపాణి, మంద రాజు, జన్ను రవి, చంద్రమౌళి, గోవింద్ మొగిలి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొయ్యడ మల్లేష్ మాదిగ

అశ్వక దళం ఏర్పాటుతో కమిషనరేట్ స్థాయి పెంపు

అభివృద్ధి పనులను పరిశీలించిన వరంగల్ సీపీ సుధీర్‌బాబు



అశ్వకదళం అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న సీపీ సుధీర్‌బాబు

ఖిలావరంగల్: అశ్వకదళం (గుర్రపుశాల) అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలను పాటించి, పనులను వేగవంతం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు అన్నారు. మంగళవారం ఖిలావరంగల్ కోటలో జరుగుతున్న అశ్వకశాల పనులను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్థాయిని పెంచే విధంగా అశ్వకదళాన్ని (గుర్రపుశాల) ను అభివృద్ధి చేస్తానన్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిదిలో పది అశ్వక దళాన్ని నూతనంగా ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ విభాగాన్ని పోలీస్ కమిషనరేట్‌కు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అలాగే వరంగల్‌తోపాటు, ఖిలావరంగల్ టూరిజాన్ని పెంపొందించే విధంగా నగరంలో ప్రత్యేక కార్యక్రమాల్లో అశ్వకదళాన్ని వినియోగిస్తామన్నారు. మూడు నెలల క్రితం పోలీస్ అదనపు డీజీపీ అంజన్‌కుమార్, కలెక్టర్ అమ్రపాలి చేతుల మీదుగా అశ్వకదళం పనులను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో మిల్స్‌కాలనీ, ఇంతెజార్‌గంజ్ సీఐలు పుప్పాల తిరుమల్, రవికుమార్ పాల్గొన్నారు.

కాకతీయ కట్టడాలపై పుస్తక రచన

కేంద్ర పురావస్తుశాఖ తెలంగాణ సూపరింటెండెంట్ మిలన్‌కుమార్ చౌళి, అమెరికా ప్రొఫెసర్ ఫిలిప్

ఖిలావరంగల్ కోటలో కట్టడాలు, శిల్పాల పరిశీలన



మధ్యకోటలోని కాకతీయుల కట్టడాలను తిలకిస్తున్న కేంద్ర పురావస్తు శాఖ తెలంగాణ సూపరింటెండెంట్ మిలన్‌కుమార్, అమెరికా ప్రొఫెసర్ ఫిలిప్ బి వ్యాగనర్

ఖిలావరంగల్: కాకతీయుల కట్టడాలు, చరిత్రపై పుస్తకాన్ని రచించడానికి అమెరికా బోస్టన్‌లోని వెగ్గిన్ యూనివర్సిటీ పురావస్తు ప్రొఫెసర్ ఫిలిప్ బి వ్యాగనర్, కేంద్ర పురావస్తు శాఖ తెలంగాణ సూపరింటెండెంట్ మిలన్ కుమార్ చౌళి మంగళవారం మధ్యకోటలోని కాకతీయుల కాలంనాటి కట్టడాలు, శిల్పసంపదను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఫిలిప్ బి వ్యాగనర్ మాట్లాడుతూ నల్లసేనపు రాతిపై కాకతీయుల కాలంలో నిర్మించిన కట్టడాలు, దేవాలయాలు, నిర్మాణాలు వేయిసంవత్సరాలుగా చెక్కు చెదరకుండా ఉన్నాయన్నారు. వారి కాలంలో చరిత్రకు సంబంధించిన విషయాలపై పుస్తకాన్ని రాయడానికి తాను వరంగల్‌కు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రపురావస్తు శాఖ తెలంగాణ సూపరింటెండెంట్ మిలన్‌కుమార్ చౌళి మాట్లాడుతూ పురాతన కాలంనాటి కట్టడాలు, నిర్మాణాలను పరిరక్షించి ముందుతరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం వారు మధ్యకోటలోని శిల్పాల ఆవరణ, కీర్తితోరణాలు, కొండ మసీదు, ఖుష్‌మహల్, గుండుచెరువు, స్వయంభూ దేవాలయం, ఏకశిలగుట్ట, సత్తుబండ, నేలశంభునిగుడి, రాతి,మట్టి కోటలను తిలకించారు.

కార్యక్రమంలో కేంద్ర పురావస్తు శాఖ సీఏ ఎం.మల్లేశం, ఆర్కియాలజీ రిటైర్డ్ సూపరింటెండెంట్ డైరెక్టర్ రంగాచార్యులు, మాజీ డిప్యూటీ మేయర్ కక్కె సారయ్య, గైడ్ డి.రవి యాదవ్,సురేందర్‌కుమార్, గంగాధర్, అరవింద్, ఖిలా ఇన్‌చార్జి శ్రీకాంత్ పాల్గొన్నారు.

చేనేత కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు

తెలంగాణ చేనేత కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు

ఎస్ఆర్ఆర్ తోట మోడల్ చేనేత సహకార సంఘంలో జాతీయ చేనేత వారోత్సవాలు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్రాములు

కరీమాబాద్(వరంగల్) : చేనేత పరిరక్షణకు, కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. మంగళవారం వరంగల్ నగరంలోని 23వ డివిజన్ ఎస్ఆర్ఆర్ తోటలో మోడల్ చేనేత సహకార సంఘంలో జాతీయ చేనేత వారోత్సవాలను పురస్కరించుకుని చేనేత కార్మిక సంఘం నాయకుడు బైరి దయాసాగర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా వెంకట్రాములు హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల బడా పారిశ్రామికవేత్తల అనుకూల విధానాలతో చేనేత పరిశ్రమ సంక్షోభానికి గురై కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయన్నారు. కార్మికుల ఆకలి చావులు, ఆత్మహత్యల పరంపర కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేనేత ను జీఎస్‌టీలో చేర్చి పన్నులు విధిస్తుండడంతో చేనేత పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టయిందన్నారు. జీఎస్‌టీ నుంచి చేనేతను వెంటనే తొలగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలుపరచడంలో విఫలమైందన్నారు. చేనేతను జౌళి శాఖ నుంచి విడదీసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేసి రూ.500 కోట్ల నిధులు కేటాయించి, కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో పెట్టుకుని ప్రతీ కార్మికుడికి నెలకు రూ.15 వేల వేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 50 ఏళ్లు నిండిన ప్రతీ కార్మికుడికి నెలకు రూ.3వేల పెన్షన్ ఇవ్వాలని, హెల్త్ కార్డులు పునరుద్దరించి పూర్తి స్థాయిలో వైద్య సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ అంత్యోదయ కార్డులను అందించాలన్నారు.

అనంతరం సీనియర్ వీవర్స్ కందగట్ల శంకర్, దుస్స లచ్చుమ్మలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా చేనేత కార్మిక సంఘం, మోడల్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు కోట రాజయ్య, కాముని అయిలయ్య, వేముల నారాయణ, ఆడెపు సంపత్ కుమార్, పెద్దూరి రమేష్, దూడెం నరేందర్, బిల్ల కేదారమ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

విమర్శలు మాని..
కేసీఆర్ భగీరథ ప్రయత్నానికి సహకరించండి

ప్రతిపక్షాలకు డిప్యూటీ సీఎం కడియం హితవు
రేపు పోచంపాడులో నిర్వహించే సభకు ప్రజలు భారీగా తరలిరావాలని పిలుపు

హన్మకొండ టౌన్: కోటి ఎకరాల మాగాణికి సాగునీరు అందించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రాజెక్టుల నిర్మాణాలకు పూనుకుని ముందుకు సాగుతుంటే ప్రతిపక్షాలు విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రశ్నించారు. విమర్శలు మానుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న భగీరథ ప్రయత్నానికి సహకరించాలని కడియం శ్రీహరి ప్రతిపక్షాలకు హితవు పలికారు. మంగళవారం హన్మకొండలోని టీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిప్యూటీ సీఎం శ్రీహరి మాట్లాడుతూ 2014 ఎన్నికలకు ముందు తెలంగాణలోని ప్రతి గ్రామీణ నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఆ హామీలను నిలబెట్టుకునేందుకు మూడు దశల్లో ప్రాజెక్టుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటి వరకు నిర్మాణమైన ప్రాజెక్టుల ఆధునీకరణ, నిర్మాణ దశలో ఉన్న వాటి రీడిజైనింగ్, కొత్త ప్రాజెక్టుల నిర్మాణాలను చేపట్టాలని నిర్ణయం తీసుకుని, ప్రతీ సంవత్సరం రూ.25వేల కోట్లు సాగునీటి పారుదల రంగానికి కేటాయించడం జరుగుతోందన్నారు.

ప్రాజెక్టుల నిర్మాణాల్లో భాగంగా ఎస్ఆర్ఎస్పీ పునరుజ్జీవనం చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ భగీరథ ప్రయత్నానికి పూనుకున్నట్లు కడియం తెలిపారు. 16లక్షల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంగా నిర్మాణమైన ఈ ప్రాజెక్టు నుంచి ప్రస్తుతం 5లక్షల ఎకరాలకు నీరందడం లేదన్నారు. 112 టీఎంసీల నీటి సామర్థ్యంతో నిర్మించిన ప్రాజెక్టు ప్రస్తుతం సిల్ట్ పేరుకుపోవడంతో 85 టీఎంసీలకు చేరుకుందన్నారు. ఎస్ఆర్ఎస్పీ పునరుజ్జీవనం చేయాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంతో తెలంగాణలోని ఆరు జిల్లాలకు (నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ) సాగు,తాగునీటి కష్టాలు తీరుతాయన్నారు. ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ 1, స్టేజ్ 2, దేవాదుల ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని 10 గ్రామీణ నియోజకవర్గాలకు ఒక్కో నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎస్ఆర్ఎస్పీ పునరుజ్జీవనానికి రూ.1091కోట్ల పరిపాలన మంజూరు ఇవ్వడం జరగిందన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం

వరంగల్ జిల్లాకు పెద్ద రిజర్వాయర్ లేదని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం మల్కాపూర్‌లో 10 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. రూ.4వేల కోట్ల అంచనాతో నిర్మించబోయే రిజర్వాయర్ నిర్మాణానికి త్వరలోనే టెండర్లు పిలువనున్నట్లు కడియం పేర్కొన్నారు. ఎస్ఆర్ఎస్పీ పునరుజ్జీవనానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల 10 పోచంపాడు వద్ద 5లక్షల మందితో రైతు సభ నిర్వహించి కార్యచరణను ప్రకటించనున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ బృహత్తర కార్యక్రమానికి పార్టీలకతీతంగా సహకరించాలని సూచించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ జలాలను ఆంధ్రాకు తరలించుకు వెళ్తుంటే ఎందుకు ప్రశ్నించలేదని ప్రతిపక్షాలను విమర్శించారు. బహిరంగ సభకు ప్రజలు, భారీగా తరలివచ్చి కేసీఆర్‌కు సంఘీభావం తెలుపాలని కడియం శ్రీహరి పిలుపునిచ్చారు.

సమావేశంలో టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు టి.రవిందర్‌రావు, ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, చల్లా ధర్మారెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, మేయర్ నన్నపునేని నరేందర్, కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, నేతలు చింతల యాదగిరి, జోరిక రమేశ్, కె.సుభాష్‌గౌడ్, రజనీకుమార్, లలితాయాదవ్, మాధవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన కడియం శ్రీహరికి ఈ సందర్భంగా పలువురు నేతలు పూల బోకేలు అందించి స్వాగతం పలికారు.

నేతలతో భేటీ..

10న పోచంపాడులో నిర్వహిస్తున్న రైతు సభకు సంబంధించి ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో కడియం శ్రీహరి భేటీ అయ్యారు. తక్కళ్లపల్లి రవిందర్‌రావు గృహంలో భేటీ అయిన కడియం నియోజకవర్గాల వారీగా జనాల తరలింపునకు సంబంధించి టార్గెట్‌లు విధించినట్లు సమాచారం. మొత్తంగా ఉమ్మడి వరంగల్‌ను నుంచి పెద్ద ఎత్తున తరలించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

రూ.1150 కోట్లతో
టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం

లక్షా 13 వేల మందికి ఉద్యోగావకాశాలు
ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి
సంగెం ప్రభుత్వ కళాశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం


సంగెంలో జూనియర్ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

సంగెం(వరంగల్ రూరల్ జిల్లా): రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ అవకాశాలతోపాటు పరిశ్రమలను నెలకొల్పేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. రూరల్ జిల్లా సంగెం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ.85లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను పరకాల ఎమ్మెల్యే ధర్మారెడ్డి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కడియం మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో విద్యాపరంగా అభివృద్ధి పర్చేందుకు కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నట్లు చెప్పారు. అన్ని జూనియర్ కళాశాలల్లో ఇంగ్లిష్ మీడియంలో ప్రత్యేక తరగతులను నిర్వహించే ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. సంగెం కళాశాలలో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక నిధులను కేటాయించి మోడల్ కళాశాలగా రూపుదిద్దుతామన్నారు.

దేశంలో ఎక్కడ లేని విధంగా రూరల్ జిల్లాలోని పరకాల నియోజక వర్గంలోగల సంగెం, గీసుగొండ మండలాల్లో 1200 ఎకరాల్లో సుమారు రూ.1150 కోట్లను వెచ్చించి టెక్స్‌టైల్ పార్కును నిర్మిస్తున్నామని ఇందుకోసం టెక్స్‌టైల్ పార్కు చుట్టూ 10 కిలో మీటర్ల మేర రూ.4కోట్ల 12 లక్షల ఖర్చుతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టేందుకు టెండర్లను సైతం పిలిచినట్లు చెప్పారు. టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుతో ఈ ప్రాంతంలోపండిన పత్తి పంటను ఇక్కడే జిన్నింగ్ చేస్తూ దుస్తుల తయారీ వరకు పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందుకోసం సుమారు రూ.11 వేల 521 కోట్లతో పరిశ్రమల ఏర్పాటుకు అన్ని ఉన్నత స్థాయి ప్రమాణాలు కలిగిన కంపెనీలను ఆహ్వానించడం జరిగిందన్నారు. దీంతో ఈ ప్రాంతంలోని 1 లక్షా 13 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయన్నారు.

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో విద్య, క్రీడా రంగానికి ప్రత్యేక నిధులను ప్రభుత్వం కేటాయిస్తోందని, ఇందుకోసం నియోజక వర్గంలో ప్రత్యేకంగా గురుకులాలను మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు నియోజక వర్గ ప్రజలు రుణపడి ఉంటారన్నారు. కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుకునేందుకు ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

ఆర్డీవో మహేందర్‌జీ, ఆర్‌వీఎం ఈఈ కాంతారావు, సంగెం, గీసుగొండ తహసీల్దార్లు సత్యనారాయణ, శ్రీనివాస్, సంగెం ఎంపీడీవో భద్రునాయక్, సంగెం జడ్పీటీసీ గుగులోతు వీరమ్మ, ఎంపీపీ బొమ్మాల కట్టయ్య, వరంగల్ మార్కెట్ డైరెక్టర్ గూడ సుదర్శన్, స్థానిక సర్పంచ్ మల్లికాంబ, ఎంపీటీసీ కందకట్ల కళావతి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ రెడ్డి, విద్యార్థులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

17న రావాలని సీఎంను ఆహ్వానించాం..

సంగెం, గీసుగొండ మండలాల పరిధిలో నిర్మించనున్న టెక్స్‌టైల్‌పార్కు పనుల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ఆహ్వానించినట్లు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి వెల్లడించారు. సంగెంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 17న ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా టెక్స్‌టైల్ పార్కు నిర్మాణ పనులను ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అయితే ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సమాచారం అందాల్సి ఉందన్నారు.

రామప్ప ఈవోకు అదనపు బాధ్యతలు

వెంకటాపురం(రామప్ప): జయశంకర్ జిల్లా వెంకటాపురం(రామప్ప) మండలంలోని రామప్ప దేవాలయ ఎండోమెంట్ అధికారి (ఈవో) చిందం శ్రీనివాస్‌కు మరో నాలుగు దేవాలయాల అదనపు బాధ్యతలు అప్పగించారు. జిల్లాలోని రేగొండ మండలంలోని తిరుమలగిరి బుగులోని వెంకటేశ్వరస్వామి దేవాలయం, మొగుళ్లపల్లిలోని సాంబశివస్వామి దేవాలయం, రూరల్ జిల్లాలోని పరకాలలోని కుంకుమేశ్వరస్వామి దేవాలయం, మల్లక్కపేటలోని భక్తాంజనేయస్వామి దేవాలయాల ఈవోగా దేవాదాయశాఖ అదనపు బాధ్యతలు అప్పగించినట్లు చిందం శ్రీనివాస్ మంగళవారం తెలిపారు.


సీహెచ్. శ్రీనివాస్

'కుంకుమేశ్వర' ఆలయ ఈవో బదిలీ

పరకాల(వరంగల్ రూరల్ జిల్లా) : పరకాల శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయం ఎండోమెంట్ అధికారి(ఈవో) సులోచన బదిలీ అయ్యారు. ఈ మేరకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ వరంగల్ జోన్ ఉప కమిషనర్ పాలూరి రమేష్‌బాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సులోచనకు మొగుళ్లపల్లి శివాలయం తోపాటు మల్లక్కపేట భక్తాంజనేయస్వామి ఆలయం, బుగులోని వెంకటేశ్వరస్వామి ఆలయాలకు అదనపు బాధ్యతలు ఉండేవి. ఆయా విధుల నుంచి తొలగిస్తూ కోటంచ, ఇల్లంతకుంట దేవాలయాలకు ఆమెను ఈవోగా నియమించారు.

రేపటి వరకు కేయూ డిగ్రీ సప్లమెంటరీ పరీక్షల ఫీజు గడువు

కేయూక్యాంపస్(కాళోజీ జంక్షన్): కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఎం తదితర కోర్సుల సప్లమెంటరీ పరీక్ష ఫీజుల గడువును ఈనెల 10 వరకు పొడిగించినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎస్.మహేందర్‌రెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి ఎల్‌పీ రాజ్‌కుమార్ తెలిపారు. గతంలో ప్రకటించిన 5వ తేదీని 10 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. రూ.50 ఆపరాధ రుసుంతో 17 వరకు రూ . 250 అపరాధ రుసుంతో ఈనెల 23 వరకు పరీక్షల ఫీజులు చెల్లించుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కేయూ వెబ్‌సైట్‌లో చూడాలని కోరారు.

ఎల్ఎల్‌బీ 5వ సెమిస్టర్ ఫలితాల వెల్లడి

కాకతీయ యూనివర్సిటీ ఐదేళ్ళ లా కోర్సు ఎల్ఎల్‌బీ 5వ సెమిస్టర్ ఫలితాలను కేయూ పరీక్షల నియంత్రణాధికారులు ప్రొఫెసర్ ఎస్.మహేందర్‌రెడ్డి, వి.రామచంద్రం మంగళవారం విడుదల చేశారు. గత మార్చిలోజరిగిన పరీక్షల్లో 36.7శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్లు వారు పేర్కొన్నారు. వీరిలో మహిళ అభ్యర్థులు 54.17కాగా పురుషులు 9.09శాతం ఉత్తీర్ణులయ్యారు. ఫలితాలను కేయూ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

ఎంబీఏ మొదటి సెమిస్టర్ ఫలితాలు..

కాకతీయ యూనివర్సిటీ ఎంబీఏ మొదటి సెమిస్టర్ ఫలితాలను మంగళవారం కేయూ పరీక్షల నియంత్రణాధికారులు ఎస్.మహేందర్‌రెడ్డి, వి.రామచంద్రం విడుదల చేశారు. 56.61శాతం మంది అభ్యర్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులైనట్లు వారు పేర్కొన్నారు. వీరిలో 72.87 మహిళలు కాగా 44.99శాతం పురుషులు ఉన్నట్లు తెలిపారు. ఫలితాలు కేయూ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.

11నుంచి నిట్‌లో ఇంపాక్ట్ 2017

సుబేదారి(హన్మకొండ): ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11నుంచి 13వ తేదీ వరకు నిట్‌లో ఇంపాక్ట్ 2017 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇంపాక్ట్ నాయకులు తెలిపారు. హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు మాత్రమే అర్హులని వారు తెలిపారు. సమావేశంలో గార్లపాటి శ్రీనివాసులు, రమేష్, అశోక్, పృథ్వీరాజ్, సీతారాం, ప్రకాశ్ పాల్గొన్నారు.

చైనా యూనివర్సిటీతో నిట్ ఒప్పందం

నిట్‌క్యాంపస్(కాజీపేట) : గత నెలలో బ్రిక్స్ దేశాల సదస్సులో పాల్గొన్న నిట్‌డైరెక్టర్ జీఆర్‌సీ రెడ్డి చైనాలోని జంగ్‌జావ్‌లోని నెట్‌వర్క్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ చేపట్టిన బ్రిక్స్ ఒప్పందాలు జరిగినట్లు పేర్కొన్నారు. చైనా యూనివర్సిటీతో నిట్ విద్యార్థులు విద్యాసంబంధ విషయాలతో పాటు, పరిశోధనలకు పరస్పర సహకారం ఉంటుందన్నారు. రెండుసంవత్సరాలు ఈ ఒప్పందం ఉంటుందన్నారు.

ఆంధ్రజ్యోతి
9
డోర్నకల్
మహబూబాబాద్ ● బుధవారం 9 ఆగస్టు 2017
డోర్నకల్ । కురవి । గార్ల । బయ్యారం । కొత్తగూడ । గంగారం

కస్తూర్బా గాంధీ పాఠశాలకు పిల్లలను పంపండి

ఎంఈవో గుమ్మడి లక్ష్మీనారాయణ

గంగారం : ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన కస్తూర్బా గాంధీ పాఠశాలకు డ్రాపవుట్ పిల్లలను పంపించాలని మండల ఇన్‌చార్జి విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతు మండలంలోని ఐదు పంచాయతీల పరిధిలో ఆర్థికంగా చదువుకోలేనివారిని పైచదువులు చదివించాలనే సదుద్దేశంతో ఏర్పాటు చేసిన పాఠశాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలలో ఆరుగురు ఉపాధ్యాయులను కూడా నియమించామని తెలిపారు.

చివరి ఆయకట్టు వరకు నీరందించాలన్నదే సీఎం ధ్యేయం

ఎమ్మెల్యే రెడ్యానాయక్


సమావేశంలో మాట్లాడుతున్న రెడ్యానాయక్

డోర్నకల్: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు సాగునీరందించాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే డీఎస్. రెడ్యానాయక్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు ఈనెల 10న సీఎం పోచంపాడు వద్ద ఎస్సారెస్పీ పునర్జీవ శంకుస్థాపన చేయనున్నారన్నారు. గోదావరి జలాలను శ్రీరాంసాగర్‌కు మళ్లించి తిరిగి ఊపిరి పోసి పూర్వవైభవం తీసుకరావలన్నదే సీఎం లక్ష్యమని చెప్పారు. ఇది తెలంగాణ రాష్ట్ర చరిత్రలో గొప్ప మలుపుగా నిలిచిపోతుందని వివరించారు. ఎస్సారెస్పీ కాల్వల కింద రెండు పంటలు సమృద్ధిగా పండే విధంగా ప్రణాళికబద్దంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.

దీనికి 250 కిలోమీటర్ల దూరంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తున్నారని మూడు లిఫ్టుల ద్వారా ఎస్సారెస్పీని నింపాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పోచం పాడు వద్ద జరిగే బహిరంగసభకు నియోజకవర్గం నుంచి 2 వేల మందిని తరలించనున్నామన్నారు. సమావేశంలో మేక పోతుల రమ్యశ్రీనివాస్, గొర్ల సత్తిరెడ్డి, వాంకుడోతు వీరన్న, డీఎస్, కృష్ణ, శ్రీను, రాంబాబు, శ్రీను, విద్యాసాగర్, వెంకటేశ్వర్లు, రామనాథం, బావ్‌సింగ్, బాబు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు


మండల కేంద్రంలో నిరుపయోగంగా ప్రభుత్వ భవనం

గార్ల : మండలంలో ప్రభుత్వ భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో లక్షలాది రూపాయలు ప్రజాధనం వృథా అవుతుందని మండల ప్రజలు విమర్శిస్తున్నారు.

మండల కార్యాలయాల కాంప్లెక్స్ ఆవరణలో 2001లో నిర్మించిన ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం, 2008లో నిర్మించిన పాఠశాల అదనపు గదుల భవనం నిరుపయోగంగా ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో సుమారు రూ.20 లక్షలతో వసతి గృహాన్ని నిర్మించారు. గ్రామానికి చివరలో ఉందనే సాకుతో ఆభవనంలోకి విద్యార్థినులు రావడానికి విముఖత చూపడంతో కొద్ది రోజులు ఆభవనంలో ప్రాథమిక పాఠశాలను నడిపారు. 2008లో రూ.5 లక్షలతో అదనపు గదులను నిర్మించారు. బీసీ వెల్ఫేర్, విద్యా శాఖల సమన్వయం కొరవడి వసతి గృహం నుంచి పాఠశాలను ఎత్తివేశారు. దీంతో విద్యాశాఖ నిర్మించిన అదనపు గదులు సైతం నిరుపయోగంగా మారాయి. నేడు ఆ భవనాలు అసాంఘీక కార్యకలపాలకు అడ్డాగా, పశువులకు నిలయంగా మారాయి. సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఈ భవనాన్ని వినియోగంలోకి తీసుకరావాలని ప్రజలు కోరుతున్నారు. గార్లలో ఎస్టీ బాలుర వసతి గృహం లేనందున్న ఆభవనంలో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

తల్లిపాలే బిడ్డకు అమృతం

ఐసీడీఎస్ వరంగల్ రీజనల్ కో ఆర్డినేటర్ సీహెచ్.భారతిరెడ్డి


డోర్నకల్ సమావేశంలో మాట్లాడుతున్న చింతకాయల భారతిరెడ్డి

డోర్నకల్ : తల్లిపాలే బిడ్డకు అమృతమని ఐసీడీఎస్ వరంగల్ రీజనల్ కో ఆర్డినేటర్ సీహెచ్.భారతిరెడ్డి అన్నారు. మండలంలోని అశోక్‌భవన్‌లో మంగళవారం తల్లిపాల వారోత్సవాల ముగింపు సమావేశంలో ఆమె మాట్లాడారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించడం వల్ల చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని చెప్పారు. జిల్లా శిశుసంక్షేమ అధికారి స్వర్ణలతలెనిన మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవాల్సిన ఆహారపదార్థాల గురించి వివరించారు. శిశుమరణాలు తగ్గించడంతో పాటు భ్రూణ హత్యలు నివారించడంలో అంగన్‌వాడీలు కీలకపాత్ర పోషించాలని సూచించారు. సమావేశంలో సీడీపీవో నాగమల్లేశ్వరి,తహసీల్దార్‌వెంకటేశ్వర్లు,ఎంపీడీవోచలపతి, సూపర్‌వైజర్ నీరజరాణి, రేఖాబాయి పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలి

డోర్నకల్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని డోర్నకల్ జడ్పీటీసీ కేశబోయిన స్వరూప కోటిలింగం ప్రభుత్వాన్ని కోరారు. పీహెచ్‌సీలో ఎంపీపీ మేకపోతుల రమ్యశ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం జరిగిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీలో పలు తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదించారు. ఆస్పత్రిలో పారిశుధ్య పనులు, కరెంటు పనులు, తాగునీటి సౌకర్యం కోసం పైపులైన్ల ఏర్పాటు, అత్యవసర మందుల కొనుగోలు, మైనర్ రిపేర్లు, మెడికల్ క్యాంపుల ఏర్పాటుకు తీర్మానాలు చేశారు. తీర్మానాలను డీఎంఅండ్‌హెచ్‌వోకు పంపించనున్నట్లు ఎంపీపీ తెలిపారు. సమావేశంలో వైద్యులు ప్రదీప్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, ఎంపీడీవో చలపతి, తహసీల్దార్ కె.వెంకటేశ్వర్లు, హెల్త్‌సూపర్‌వైజర్ జె.శ్రీనివాస్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

గార్ల: ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతోందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు గిన్నారపు మురళి అన్నారు. గార్లలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని హమిచ్చిన బీజేపీ నేడు మాటమార్చి మాదిగలను మోసం చేసిందని ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని లేదంటే వచ్చే ఎన్నికల్లో పాలక పార్టీలకు పుట్టగతులుండవని హెచ్చరించారు.

నేడు మధ్యాహ్నం వరకు విద్యుత్ నిలిపివేత

గార్ల: విద్యుత్ లైన్స్ మేయింటెనెన్స్‌లో భాగంగా మండల వ్యాప్తంగా అన్ని ఫీడర్ చానల్ పరిధిలోబుధవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ కుమారస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉపాధ్యాయులకు పింఛన్ బిక్ష కాదు

బయ్యారం : పింఛన్ ఉపాధ్యాయులకు బిక్ష కాదని అది హక్కని ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి (యూఎస్‌పీసీ) జిల్లా నాయకుడు కొమిర ఉప్పలయ్య అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతు బుధవారం బయ్యారంలో జరిగే ధర్నాలో అన్ని ఉపాధ్యాయ సంఘాల నేతలు, ఉద్యోగస్తులు పాల్గొనాలని కోరారు.

వ్యవసాయ సాగులో గిరిజనులు ముందుండాలి

నల్సార్ లా యూనివర్సిటీ ల్యాండ్ సర్వే డైరెక్టర్ సునీల్ కుమార్


పుట్టల భూపతి గ్రామంలో మాట్లాడుతున్న సునీల్‌కుమార్

గంగారం : గిరిజనులు వ్యవసాయ రంగంలో ముందుండాలని నల్సార్ లా యూనివర్సిటీ ల్యాండ్ సర్వే డైరెక్టర్ మేక సునీల్‌కుమార్ అన్నారు. ఆరుమాసాలుగా నల్సార్ లా యూనివర్సిటీ సర్వే బృందం మండలంలోని పుట్టలభూపతి గ్రామ శివారులో కొండలపై సాగులోవున్న గిరిజనుల భూములను సర్వే నిర్వహించి 73మందికి పట్టాదార్ పాస్‌పుస్తకాలను స్థానిక తహసీల్దార్ మాదవపెద్ది వెంకటరెడ్డి చేతుల మీదుగా ఆగ్రామంలో మంగళవారం అందజేశారు.

ఈసందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీ బృందం గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపికచేసి భూమిఉండి పట్టాలు లేని రైతులను గుర్తించి సర్వే చేసి హద్దులు గుర్తించిందన్నారు. పాస్‌పుస్తకాలు పొందిన ప్రతీ గిరిజనుడుకి గంగారం ఇండియన్ బ్యాంక్ వారి ఆర్థిక సాయంతో 18లక్షల మేర రుణాలు కూడా ఇప్పించామన్నారు. గ్రామంలోని ప్రతీ గిరిజనుడు వ్యవసాయ పరంగా మరిన్ని మెలకువలతో సాగుచేసి అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే తమ ధ్యేయమన్నారు. అనంతరం ఆరుమాసాలు దట్టమైన అడవుల్లో భూములు సర్వే చేసిన బృందానికి, సహకరించిన లాండెసా గ్రామీణాభివృద్ధి సంస్థను అభినందించారు. శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ల సంఘం రాష్ట్రఅధ్యక్షుడు లచ్చిరెడ్డి, రిటైర్డ్ తహసీల్దార్ ప్రభాకర్, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రాంబాబు పాల్గొన్నారు.

జయశంకర్ జీవిత చరిత్రపై

వ్యాసరచన పోటీలు

గార్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. టీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ చరిత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రథమ బహుమతిని తేజావత్ రేణుక గెలుచుకుంది. ఆమెతో పాటు వివిధ కేటగిరిలో విద్యార్థులకు ఎంపీపీ వెంకట్‌లాల్, జడ్పీటీసీ ఎడ్డు మాదవి మెమెంటోలను అందచేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, యాకూబ్ పాషా, నాగరాజు, మహేష్, శ్రీకాంత్, రాజేష్, ప్రిన్సిపాల్ గోవిందరావు, అధ్యాపకులు కృష్ణయ్య, రవీందర్, సోమన్న పాల్గొన్నారు

మిషన్ భగీరథ పైప్‌లైన్‌తో..

బురదమయంగా రహదారి


బురదమయంగా మారిన ముస్తఫనగర్ రహదారి

బయ్యారం : మండల కేంద్రంలో అంతర్గతంగా వేస్తున్న మిషన్ భగీరథ పైప్‌లైన్‌తో ముస్తఫనగర్ రహదారి బురదమయంగా మారింది. కాంట్రాక్టర్ రెండు రోజుల క్రితం శివాలయం, ఎస్సీ కాలనీ, ముస్తాపనగర్ మీదుగా గాంధీసెంటర్ వైపు రోడ్డు పక్కన పైప్‌లైన్ వేశాడు. వాటి కోసం తీసిన గుంతల్లోని మట్టిని రహదారిపై పోయడం, తర్వాత గుంతలను పూడ్చడంతో సోమ, మంగళవారాల్లో విస్తారంగా కురిసిన వర్షానికి రహదారి బురదమయంగా మారింది. విషయం తెలుసుకున్న బయ్యారం సర్పంచ్ కవిత, సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం రహదారిని పరిశీలించారు. ఈ క్రమంలోనే రోడ్డు వెళ్తున్న స్కూల్‌వ్యాన్, రెండు ఆటోలతో పాటు పలు వాహనాలు బురదలో దిగబడటంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ప్రభుత్వం స్పందించి రహదారికి మరమ్మతు చేయాలని ముస్తఫనగర్ వాసులు కోరుతున్నారు.

కురవిలో భారీ వర్షం

98.7 మిల్లీమీటర్ల వర్షపాతం

కురవి : మండలంలో సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు మోస్తారు వర్షం కురిసింది. జిల్లాలో తొర్రూరు మండలం తర్వాత కురవి మండలంలోనే అత్యధిక వర్షపాతం 98.7 మిల్లీమీటర్లు నమోదైంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వరి నాట్లు వేసుకోవడానికి ఇదే అనువైన సమయమని భావిస్తున్నారు. కొద్ది రోజులుగా వర్షాలు లేక పత్తి మొక్కలు వాడిపోతున్నాయి. ఈ దశలోనే వర్షం కురియడంతో పత్తికి ప్రాణం పోసినట్లు అయిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రవాణా శాఖలో నియామకాల ఊసేది..?

- 15 ఏళ్లుగా ఖాళీ పోస్టుల భర్తీపై దృష్టిసారించని ప్రభుత్వాలు
- 67 పోస్టుల్లో సగానికిపైగా ఖాళీ..
- పౌరసేవల్లో తీవ్ర జాప్యం



వరంగల్ రవాణా శాఖ కార్యాలయం

మట్వెవాడ(వరంగల్ అర్బన్ జిల్లా)

రోజుకు 300కు పైగా కొత్త వాహనాల రిజిస్ట్రేషన్.. 6.56 లక్షల వాహనాలు.. 50 రకాల పౌర సేవలు.. ఇదీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో రవాణాశాఖ సేవల తీరు. ఇంతటి కీలకమైన శాఖలో గత 15 ఏళ్లుగా ఉద్యోగ నియామకాల ఊసే లేదు. మొత్తం 67 పోస్టులు ఉండాల్సి ఉండగా, కేవలం 36 మందితోనే కార్యకలాపాలు కొనసాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఫలితంగా పౌర సేవల్లో జాప్యం జరుగుతున్న వైనంపై కథనమిది.

వాహనాల రిజిస్ట్రేషన్.. డ్రైవింగ్ లైసెన్స్.. ఇలా దేనికి అప్లయ్ చేసినా ప్రజలకు ఎదురుచూపులు తప్పడం లేదు. గంటల తరబడి క్యూలైన్లలో నిలబడితే కానీ పనులు జరగని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితికి గల ఒకేఒక్క కారణం రవాణాశాఖలో సిబ్బంది కొరత. ఆర్టీవో, మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్, మినిస్టీరియల్ స్టాఫ్ పోస్టులు భర్తీకి నోచుకోవడం లేదు. ఈ ప్రభావం పరోక్షంగా రవాణాశాఖ ద్వారా సేవలు పొందే ప్రజలపై పడుతోంది. సేవారుసుములు చెల్లించినా, రవాణాశాఖ ఆఫీసులకు పోతే తిప్పలు తప్పడం లేదంటూ వాహనదారులు వాపోతున్నారు.

వాహనాలు లక్షల్లో.. సిబ్బంది పదుల్లో..

నిబంధనల ప్రకారం రవాణాశాఖ కార్యాలయంలో పౌరసేవలు అందించేందుకు 8 కౌంటర్లు పనిచేయాలి. కానీ సిబ్బంది కొరతతో సగానికిపైగా కౌంటర్లు పని చేయడం లేదు. వాస్తవంగా 2 మండలాలకు ఒక అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్(ఏఎంవీఐ) ఉండాలి. కానీ ప్రస్తుతం అర్బన్ జిల్లాలోని 11 మండలాలకు ముగ్గురే ఏఎంవీఐలు ఉన్నారు. వాస్తవంగా వీరు వాహనాల తనిఖీలు చేపట్టాల్సి ఉంది. కాని ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రవాణా శాఖ కార్యాలయంలో వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, కలర్ సర్టిఫికెట్లు, ఆల్టరేషన్ ఆఫ్ వెహికిల్, వాహనాల పర్మిట్ జారీలో బిజీగా ఉండాల్సి వస్తోంది. ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న వాహనాలు, ఆటోలు, స్కూల్ బస్సులు, ఇతర వాహనాలను తనిఖీ చేసే సమయం పనిభారం వల్ల ఏఎంవీఐలకు ఉండటం లేదు. వరంగల్ అర్బన్ జిల్లాలో మరో 3 ఏఎంవీఐ పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది.

వరంగల్ అర్బన్ జిల్లాలో..

వాహనాలు	4,46,425
కావాల్సిన సిబ్బంది	22
ప్రస్తుతం	12
కావాల్సిన ఎంవీఐలు	3
ప్రస్తుతం	1
కావాల్సిన సీనియర్ అసిస్టెంట్లు	2
ప్రస్తుతం	1

ఇప్పటివరకు భర్తీకానివి : ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్, ఎల్‌డీసీ స్టెనో, సీనియర్ డ్రైవర్, రికార్డ్ అసిస్టెంట్, కానిస్టేబుల్ పోస్టులు.

మహబూబాబాద్ జిల్లాలో..

వాహనాలు	54,204
కావాల్సిన సిబ్బంది	10
ప్రస్తుతం	5
కావాల్సిన ఎంవీఐలు	2
ప్రస్తుతం	1
కావాల్సిన ఏఎంవీఐలు	2
ప్రస్తుతం	1
కావాల్సిన కానిస్టేబుళ్లు	2
ప్రస్తుతం	1

ఇప్పటివరకు భర్తీకానివి : సీనియర్ అసిస్టెంట్, ఎల్‌డీసీ స్టెనో, ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్, సీనియర్ డ్రైవర్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టులు.



ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

రవాణా శాఖ కార్యాలయంలో సిబ్బంది కొరత ఉంది.. ఖాళీ పోస్టుల భర్తీ, కొత్త పోస్టుల మంజూరు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. రవాణా సంబంధిత పౌరసేవలు అందించడానికి క్లరికల్ స్టాఫ్, వాహనాల తనిఖీ కోసం ఏఎంవీఐల పోస్టుల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది.

- శివ లింగయ్య, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, వరంగల్

వరంగల్ రూరల్ జిల్లాలో..

వాహనాలు	59,939
కావాల్సిన సిబ్బంది	14
ప్రస్తుతం	7
కావాల్సిన ఎంవీఐలు	2
ప్రస్తుతం	1
కావాల్సిన ఏఎంవీఐలు	3
ప్రస్తుతం	1

ఇప్పటివరకు భర్తీకానివి : ఎల్‌డీసీ స్టెనో, సీనియర్ డ్రైవర్, రికార్డ్ అసిస్టెంట్, కానిస్టేబుల్ పోస్టులు.

జయశంకర్ జిల్లాలో..

వాహనాలు	47,816
కావాల్సిన సిబ్బంది	12
ప్రస్తుతం	7
కావాల్సిన ఎంవీఐలు	2
ప్రస్తుతం	1
కావాల్సిన జూనియర్ అసిస్టెంట్లు	2
ప్రస్తుతం	1

ఇప్పటివరకు భర్తీకానివి : ఏవో, ఎల్‌డీసీ స్టెనో పోస్ట్, సీనియర్ డ్రైవర్ పోస్ట్, రికార్డ్ అసిస్టెంట్ పోస్ట్ ఖాళీగా ఉంది. కానిస్టేబుల్ పోస్టులు.

జనగామ జిల్లాలో..

వాహనాలు	47,789
కావాల్సిన సిబ్బంది	9
ప్రస్తుతం	5
కావాల్సిన ఎంవీఐలు	1
ప్రస్తుతం	0
కావాల్సిన ఏఎంవీఐలు	2
ప్రస్తుతం	1
కావాల్సిన కానిస్టేబుళ్లు	2
ప్రస్తుతం	1

ఇప్పటివరకు భర్తీకానివి : ఎల్‌డీసీ స్టెనో, సీనియర్ డ్రైవర్, రికార్డ్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులు

వెలుగుల 'నగరం'లో.. చీకటి బతుకులు

- విద్యుత్ కనెక్షన్‌కూ నోచుకోని నిరుపేద ఇళ్లు
- తల్లి అంధురాలు, పిల్లలంతా మానసిక రోగులే..
- రోడ్డు ప్రమాదంలో తండ్రి మృత్యువాత
- సాయం కోసం ఎదురుచూపులు

కాకతీయ కాలనీ(వరంగల్ అర్బన్ జిల్లా)

'గ్రేటర్' కిరీటం తొడిగిన వరంగల్ మహానగరమది.. నగరంలోని 30వ డివిజన్ పరిధిలో కాకతీయ కాలనీ ఉంది. అక్కడి ఓ ప్లాటులోని చిన్న రేకుల గదిలో నివాసముంటోంది ఓ కడుబీద కుటుంబం. వారికి పగలు, రాత్రి ఏ వేళయినా ఒక్కటే. ఎందుకంటే ఆ ఇంటికి విద్యుత్ సౌకర్యం ఇప్పటిదాకా లేదు. కుటుంబాన్ని పోషించే వ్యక్తులు లేక, మానసిక స్థితి సరిగా లేని కుమార్తెలు, కొడుకుని ఎలా పోషించుకోవాలో తెలియక ఆ తల్లి మణెమ్మ తల్లడిల్లుతోంది.

ఒకప్పుడు బాగానే బతికి..

ఇంటి యజమాని బతికున్నపుడు ఆ ఇంటిల్లిపాదీ సుఖసంతోషాలతో ఉండేవారు. ఆ కుటుంబంలోని ఆరుగురు సంతానంలో ముగ్గురు కుమార్తెలకు పెళ్లి చేశారు. ఏం జరిగిందో ఏమో కాలం కన్నెర్ర చేసింది. కుటుంబ యజమాని రోడ్డు ప్రమాదంలో మృత్యువాతపడ్డాడు. ఆ రోజు నుంచి ఆ కుటుంబానికి కష్టాలు మొదలయ్యాయి. రెండేళ్ల క్రితం వారు కాకతీయ కాలనీకి వచ్చి స్థిరపడ్డారు. మానసిక స్థితి సరిగ్గా లేని పిల్లలతో అంధురాలైన మణెమ్మ ఉంటోంది. వృద్ధాప్యంలోనూ కుటుంబ బారాన్ని మోస్తోంది. ఇక్కడ కూడా బతకడానికి నానా కష్టాలు పడుతున్నారని స్థానికులు తెలిపారు. పలకరిస్తేనే తప్ప మాట మాట్లాడని, ఆ కుటుంబం సమస్యలను ప్రభుత్వమే పరిష్కరించాలని విజ్ఞప్తిచేస్తున్నారు.



మణెమ్మ కుటుంబ సభ్యులు ఉండేది ఈ రేకుల గదిలోనే..



అడవిబిడ్డల అరిగోస

ప్రకృతి ప్రసాదించిన పచ్చల హారంతో కళకళలాడే అడవులు, గొడ్డూగోదా, జంతువులు,పక్షులు ఓ వైపు... స్వచ్ఛమైన నీటిలా నిష్కల్మష హృదయంతో పరిమళించే దృక్పథం నిండిన ఆదివాసీలు మరోవైపు! అడవితల్లి ఒడిలో పుట్టి, పెరిగే ఆదివాసీల జీవనశైలి వైవిధ్యభరితం. వేషధారణ, సంస్కృతి- సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు, ఎంచుకునే ఉపాధి మార్గాలు ఇలా.. ప్రతీ అంశంలోనూ విలక్షణత్వం విస్పష్టం అవుతుంది. సాంస్కృతిక, జీవ వైవిధ్యాలు సమ్మిళితమై ప్రతిబింబించే ఆదివాసీ గూడేల్లో కనీస సౌకర్యాల కల్పనలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఆర్భాటపు ప్రకటనలు మానుకొని, ఆదివాసీల ఆర్తనాదాలు వినేందుకు సర్కారు సమయాన్ని వెచ్చించాలి. నేడు 'ప్రపంచ ఆదివాసీ దినోత్సవం' సందర్భంగా కథనమిది.

నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- ఐక్యరాజ్యసమితి గుర్తించినా పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- వేడుకలకు సిద్ధమవుతున్న ఆదివాసీ సంఘాలు

కొత్తగూడ(మహబూబాబాద్ జిల్లా)/ ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

'అష్ట'కష్టాలు అనే పదం కూడా ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పడానికి సరిపోదు. ఎందుకంటే ఆ అడవితల్లి బిడ్డలు పడుతున్న అవస్థలు అంకెల్లో చూస్తే ఎనిమిది కంటే ఎక్కువే ఉంటాయి.. చెట్టూపుట్ట నడుమ, కొండాకోనల్లో ఉండే ఆదివాసీ గూడేల్లో అడుగడుగునా అసౌకర్యాలే దర్శనమిస్తున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి దశాబ్దాలు గడిచాయి.. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆదివాసీల అభివృద్ధికి వందల కోట్ల బడ్జెట్‌నూ వెచ్చించారు. అయినా నేటికీ చాలా ఆదివాసీ గూడేలకు సమీపంలోని మండల కేంద్రాల నుంచి కనీస రోడ్డు సౌకర్యం కల్పించలేకపోయారు. ఈ కారణంగా ఆదివాసీలకు అత్యవసర ఆరోగ్య చికిత్సలు అవసరమైనప్పుడు కనీసం 108 వాహనం కూడా గూడేలకు సకాలంలో చేరుకునే పరిస్థితి లేదు. చాలాచోట్ల 108 ప్రవేశించేందుకూ వీలులేని విధంగా రోడ్లు ఛిద్రమయ్యాయి. కనీసం వీటికి మరమ్మతులు చేయించే చొరవ కూడా మానుకోట, జయశంకర్ జిల్లాలలోని ఎంపీలు, ఎమ్మెల్యేలకు లేదు. వారికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నియోజకవర్గ అభివృద్ధి నిధులను వెచ్చించి ఆదివాసీ గూడేల్లో రోడ్లకు మరమ్మతులు చేయించాల్సిన ఆవశ్యకత ప్రస్తుతముంది. లేదంటే ఈ వర్షాకాలంలో ఆదివాసీలు ఎంతో అసౌకర్యానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి.

గొట్టు గోత్రాలే ప్రామాణికం

ఆదివాసీలు వారి గొట్టు గోత్రాలనే ప్రామాణికంగా తీసుకుంటారు. వాటిని నెంబర్లతో పోల్చుతూ ఉంటారు. వాటిని ఆధారంగా తీసుకునే బంధుత్వ వరుసలు నిర్ధారించుకుంటారు. గొట్టు గోత్రాలను పట్టి దైవాన్ని కొలుస్తూ ఏటా జాతరలు నిర్వహించుకుంటారు. ఎవ్వరైన, ఎక్కడ ఉన్నా ఆ గొట్టు గోత్రాలకు సంబంధించిన వారు జాతరకు వచ్చి పాల్గొంటారు. వారి సంప్రదాయ నృత్యాలు, డోలీ వాయిద్యాలతో సంబురాలు జరుపుకుంటారు.

ఇలా మొదలైంది..

1994 ఆగస్టు 9న జెనీవాలో ప్రపంచ ఆదివాసీ వర్కింగ్ గ్రూపు సమావేశం నిర్వహించింది. వివిధ దేశాల నుంచి 26మంది వేధావులతో కూడి ఈ గ్రూపు రెండు దశాబ్దాల ఆదివాసీల స్థితిగతులపై అధ్యయనం చేసింది. ప్రపంచ దేశాల్లో ఆదివాసీల సమస్యలు ఒకేలా ఉన్నాయని గుర్తించి ఏటా ఆగస్టు 9న ఆదివాసీల దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. 1994 నుంచి 2014వరకు రెండు దశాబ్దాల కాలాన్ని ఆదివాసీల దశాబ్దాలుగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది.

ఐటీడీఏ చోద్యం.. అసౌకర్యాల రాజ్యం..

గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు, వారి అభివృద్ధికి తోడ్పడేందుకు జయశంకర్ జిల్లా ఏటూరునాగారంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)ను ఏర్పాటు చేశారు. ఐటీడీఏ ద్వారా ఆశించిన ఫలితాలు పూర్తిగా దక్కలేదు అనేందుకు.. ప్రస్తుతం ఆదివాసీ గూడేల్లో రాజ్యమేలుతున్న సమస్యలనే సాక్ష్యాలుగా భావించొచ్చు. అపరిశుభ్ర పరిసరాలు, పత్తాలేని రోడ్లు, మురుగు కాల్వలు, కలగా మిగిలిన రక్షిత తాగునీటి సౌకర్యం, దోమల స్వైరవిహారం ఇలా.. సవాలక్ష సమస్యలు ఆదివాసీలను ముసురుకొని ముప్పుతిప్పలు పెడుతున్నాయి. అయినా ఐటీడీఏకు చీమకుట్టినట్లయినా లేదు. దళారులు, దోపిడీదారులు బినామీల పేరిట అడ్డదారిలో ఆదివాసీల నిధులను పక్కదారి పటిస్తున్నారని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం కేటాయించే నిధులు అర్హులకే దక్కేలంటే.. ఐటీడీఏ పాలనా వ్యవస్థను మరింత పారదర్శకంగా తీర్చిదిద్దాలి. ఇందుకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకోవాలి.

దేశంలోని ఆ 33 తెగలే ఆదివాసీలు

అడవి ప్రాంతంలో స్థిరనివాసం కలిగిన 33 తెగల సమూహాలను ఆదివాసీలుగా భారత ప్రభుత్వం గుర్తించింది. 1960 జనవరి 20 నుంచి రాజ్యాంగంలో 366వ ఆర్టికల్‌లో సూచించిన 25 నిబంధనల ప్రకారం వీరిని గుర్తించారు. వీరినే గిరిజనులు, గిరిపుత్రులు, అడవి బిడ్డలు, వనవాసీలు, మూలవాసులు, ఆదివాసీలుగా పిలుస్తారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత తెలంగాణ పరిధిలోకి 13 తెగలు వచ్చాయి.

కొత్త జిల్లాలతో మరింత అగాధం..

కొత్త జిల్లాల ఏర్పాటుతో జయశంకర్, మహబూబాబాద్ జిల్లాల పరిధిలో ఆదివాసీల అభివృద్ధి మరింత అగాధంలోకి పడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం పాలనా సౌలభ్యం రీత్యా కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. ఇందుకోసం అప్పటివరకు ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలో ఉన్న ఆదివాసీ ప్రాంతాలను వేరుచేసింది. దీంతో ఆదివాసీలు ఐటీడీఏకు దూరమయ్యారనే భావన ఉంది. ఆదివాసీ ప్రాంతాలను కలిపి గిరిజన జిల్లాగా ప్రకటించాలనే డిమాండ్ వినిపించినా సర్కారు దాన్ని తోసిపుచ్చింది. ఆదివాసీ ప్రాంతాల విభజనతో ఐటీడీఏ పరిధిలోని 3 జిల్లాల ఐటీడీఏ అధికారులకు సమన్వయం లోపించే అవకాశాలు ఉన్నాయి. ఉమ్మడి సహకారం ఇచ్చిపుచ్చుకునే విషయంలో ఆయా జిల్లాల ఐటీడీఏ అధికారులు ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ఎంపీలు, ఎమ్మెల్యేలు సైతం కృషిచేయాలి.



కొత్తగూడ మండలంలోని సాధిరెడ్డిపల్లిలో అధ్వానంగా రోడ్డు



మహబూబాబాద్ జిల్లాలోని మడగూడలో నిర్వహిస్తున్న ఆదివాసీ జాతరలో ఆదివాసీలు







నేడు ఏఎస్‌పీ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవం

మానుకోట జిల్లా కేంద్రంలో నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సన్నాహాలు చేస్తోంది. భారీ ర్యాలీ నిర్వహించేందుకు ఏఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు మోకాళ్ల వెంకటేష్ ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాలలోని ఆదివాసీలను మానుకోటకు తరలించేందుకు కార్యాచరణ రూపొందించారు. అలాగే కొత్తగూడ, గంగారం మండలాల్లో సైతం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకునేందుకు గిరిజన సంఘాలు సమాయత్తమవుతున్నాయి.

అడవే జీవనాధారం...

గిరిజనులకు అడవే ఆధారంగా మారింది.. అడవిలో లభిస్తున్న ఉత్పత్తులపైనే వీరి బతుకులు ఆధారపడి ఉన్నాయి. ముఖ్యంగా ఆదివాసీల్లో 68శాతం మంది అడవి ఉత్పత్తులను విక్రయిస్తూ జీవిస్తున్నారు. చిల్లిగింజలు, ముష్టిగింజలు, చీపుర్లు, తునికి పండ్లు, బోడ కాకరకాయలు, ఇప్పపువ్వు, తబ్బిబంక, తేనె, పరికిపండ్లు, నేరేడుపండ్లు, పుసుకుపండ్లు, పాలపండ్లు తదితర పండ్లను సేకరించి అంగన్‌వాడీల తోపాటు, గ్రామాల్లో తిరుగుతూ విక్రయించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పండ్ల అమ్మకం ద్వారా వచ్చే ఆదాయంతో తమకు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసుకుంటున్నారు. పాత బట్టలు, నూకల బియ్యం, పూసల దండలు, అద్దాలు, బొట్లు, బొట్టుపిల్లలు కొనుగోలు చేసి వినియోగించుకుంటారు. వీటితోపాటు అడవిలో లభించే ఈత, వెదురు బొంగులతో చాటలు, గంపలు, తడకలు తదితర వస్తువులు తయారు చేసి విక్రయించుకుంటారు. ఇలా అటవీ సంపదనే వీరి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుంది.

1974లో ఐటీడీఏల ఏర్పాటు...



భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరీ విముక్తి కోసం 1100 ఏళ్ల ఆదివాసీలు పోరాటం ఫలితంగా ఆదివాసీలకు ప్రత్యేక బడ్జెట్‌తో నిధులు, పథకాలు అందించాలనే లక్ష్యంతో 1974లో ఐటీడీఏలను ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్టులోకి పలు శాఖలను చేర్చుకుని పాలన చేపడుతున్నాయి.

అధికారికంగా వేడుకలు నిర్వహించాలి



ప్రపంచ ఆదివాసీల దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి. షెడ్యూల్ ప్రాంతంలోని విద్యాసంస్థలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినం ప్రకటించాలి. ప్రభుత్వ అధికారులే ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ఆదివాసీల్లో మనోధైర్యం పెరుగుతుంది. 1/70 చట్టం, పీసాచట్టాలు పకడ్బంధీగా అమలు చేయాలి. పోడు భూములకు ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూముల్లో హరితహారం నాటేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు విరమించుకోవాలి. నాన్‌ట్రైబల్ ఆక్రమించుకున్న అటవీ భూములను స్వాధీనం చేసుకుని వాటిలో హరితహారం చేపట్టాలి.

- పులిసె బాలకృష్ణ, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు.

చట్టాలను అమలు చేయాలి



ఆదివాసీల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న చట్టాలను పకడ్బంధీగా అమలు చేయాలి. 1/70చట్టం అమలు చేసి షెడ్యూల్ ప్రాంతంలో నాన్‌ట్రైబల్ ఆక్రమించుకున్న భూములను స్వాధీనం చేసుకుని ట్రైబల్స్‌కు పంపిణీ చేయాలి. పీసా చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలి. ఆదివాసీల సంక్షేమం కోసం గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనేరు రంగప్ప కమిటీ చేసిన 30 సిఫారసులను తక్షణమే అమలు చేయాలి. విద్య, వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి.

- కొమురం ప్రభాకర్, తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు.

నిధులను దారిమళ్లించేందుకు కుట్ర



ఆదివాసీలకు ఐక్యరాజ్యసమితి నుంచి గ్రామ స్థాయి వరకు కొన్ని ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయి. ఇందుకు సంబంధించిన చట్టాల అమలులో పాలకులు విఫలమవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ఆదివాసీ నిధులను దారి మళ్లించేందుకు కుట్రలు జరుగుతున్నాయి. ఇప్పటికైన పాలకులు ఆదివాసీ ప్రాంతాలపై దృష్టిసారించాలి.

- పూనెం శ్రీనివాస్, ఏఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు

గిరిజన ఆస్తులపై వాలుతున్న గద్దలు..

1969లో భారత ప్రభుత్వం గిరిజనుల ఆస్తులను గిరిజనేతరులు కొనుగోలు చేయరాదని మరో సవరణ ద్వారా చట్టం చేసింది. అయితే తెలంగాణలో 1963నుంచే ఈ చట్టం అమలు చేస్తున్నారు. 1970లో ఈ చట్టాన్ని పకడ్బంధీగా అమలులోకి తీసుకువచ్చారు. వీటితోపాటు పీసా చట్టం, 1/70 చట్టం, పంచాయతీరాజ్ చట్టం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. జయశంకర్ జిల్లాలోని తుపాకులగూడెం బ్యారేజీ కింద వందలాది ఎకరాల గిరిజనుల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం పట్ల గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు 1/70 చట్టం ప్రకారం గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులకు స్థిరాస్తులు ఉండకూడదని చెబుతోంది. అయితే ఏటూరునాగారం లాంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో వేలాది ఎకరాల భూములు గిరిజనేతరుల చేతుల్లో ఉన్నాయి.

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాష్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : -------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: థర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది థర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : -------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : --------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రొటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రొటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

- ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.
- ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I) అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : ----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఓఐసిఎల్

ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఓఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చువరీస్ 2, జనరలిస్టు 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp


బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం అయిదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డుకాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ ఛైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
3) విలియం బెంటింగ్
4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) సుభాష్ చంద్రబోస్
4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైశ్రాయి?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ ఛైర్మన్?
1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
1) దాదాబాయి నౌరోజి
2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
1) 1909 చట్టం 2) 1813 చట్టం
3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) మార్లే
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్వీసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్వీసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

పదాలు కనుక్కోండి

S	U	N	F	Z	H	P	A	S
V	A	C	A	T	I	O	N	W
S	W	O	M	F	H	O	T	I
U	T	F	I	A	Q	L	L	M
M	J	U	L	J	U	N	E	M
M	U	N	Y	A	R	H	S	I
E	L	A	U	G	U	S	T	N
R	Y	M	B	E	A	C	H	G

family
summer
vacation

sun
hot
fun

beac
pool
swim

June
July
August

నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!







బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.

అతి పెద్ద టొమాటో ఫైట్

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్ట్రాన్, మారె డి డ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.




సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.

ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహ' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హ' అంటే ఐదు అని అర్థం. హాహాహ అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
కుమార్ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - మూసాపేట
టివోలి ఎక్స్‌ట్రీమ్ ఎ/సి - సికింద్రాబాద్
సినీటౌన్ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్
గంగ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
షా 70 ఎంఎం ఎ/సి - చింతల్
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
రాఘవేంద్ర 70 ఎ/సి - మల్కాజ్‌గిరి
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ
శ్రీలత 70 ఎంఎం - రామచంద్రాపురం
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్

అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక
స్వప్న 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు
శ్రీసాయిపూజ 70 ఎంఎం - సూరారం
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్
సంతోష్ 70 ఎంఎం - ఇబ్రహీంపట్నం
సెలెక్ట్ 70 ఎంఎం ఎ/సి - మచ్చబొల్లారం
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

సంధ్య 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
సత్యం - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15,1.45,4.15,7.30,10.00,10.45
PVR 10.10,1.35,4.10,7.35,10.45
PVR బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
PVR 10.10,12.45,4.20,7.15,10.50
PVR 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
INOX 10.10,1.20,4.20,7.20,10.30
INOX 10.00,3.50,6.50,10.00
AMEERPET 10.10,1.20,7.35,10.50
SHAMEERPET ఎ/సి - 10.15,4.30,10.45
Cinépolis 10.00,4.20,7.20,10.40
Cinépolis 10.00,4.20,7.40,10.40
Cinépolis 10.10,4.10,7.30,10.45
TIVOLI సికింద్రాబాద్ - 11.00,2.45,10.30
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
10.00,4.20,7.30,10.20

ఎ/సి - 11.00,2.15,6.15
ASIAN - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
CINEPRIDE - 11.00,2.15,6.00,9.15
ASIAN - 10.30,4.30,7.40,10.40
ASIAN - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
Cinetown ఎ/సి - మియాపూర్ 11.00
MULTIPLEX ఎ/సి - 10.40,1.40,4.30
ASIAN - చింతల్ 11.15,6.30
ASIAN - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
SVC **ప్రతిమ** ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.15
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
సాయిరంగా - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.00,2.15,6.15,9.15
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
శ్రీరామా - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వెంకటేశ్వర - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారదా ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమ - నాగారం 11.30,2.30,6.30,9.30
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

RK Media 7799777904



ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15AM

PRASADS - 12.45PM
PVR - 05.00PM
PVR - 01.30PM
PVR - 10.30PM
INOX - 4.30PM
INOX - 11.00PM
రామకృష్ణ - వరంగల్
కిన్నెరసాని - ఖమ్మం
ఉషాప్రసాద్ - నిజామాబాద్

Cinépolis - 2.00PM
Cinépolis - 3.30PM
ఎ/సి - 11.15AM
ASIAN - 11.00AM
ASIAN - 10.50PM
- 11.00AM
మహేశ్వరి - మహబూబ్‌నగర్
అలంకార్ - సూర్యాపేట
కృష్ణప్రియ - కోదాడ

N CINEMAS 9000181796

బాపు మార్గం ప్రపంచానికే మార్గదర్శకం

ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి

మహబూబాబాద్ క్రైం : మహాత్మగాంధీజీ చూపిన అహింసామార్గం ప్రపంచ దేశాలకు మార్గదర్శమని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి అన్నారు. మంగళవారం గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "బాపూజీ మీరే నాకు స్ఫూర్తి" అనే అంశంపై ఉత్తరాలు రాసే పోటీకి సంబంధించిన కరపత్రాలను ఎస్పీ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గాలతో సాధించిన విజయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ప్రతీవిద్యార్థి గాంధీజీ సత్యశోధన పేరుతో రాసిన ఆత్మకథను చదవాలని సూచించారు. గాంధీజీ సిద్ధాంతాలు, ఆయన ఆదర్శాలు దేశాన్ని, ప్రప్రంచాన్ని ఏ విధంగా నడిపిస్తున్నాయో వివరించారు. "ప్రియమైన బాపూజీ మీరే నాకు స్ఫూర్తి అనే శీర్షికతో చీఫ్ పోస్టమాస్టర్ జనరల్, తెలంగాణ సర్కిల్, హైద్రాబాద్-1కు చేరేలా తెలుగు, హిందీ, ఇంగ్లీష్‌ల్లో ఉత్తరాలు రాయాలని తెలిపారు. విజేతలకు నగదు బహుమతులు ఉంటాయని, విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు.

కార్యక్రమంలో టౌన్ సీఐ జబ్బార్, గాంధీజీ రీసెర్చ్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శంతన్ రామరాజు, సామాజిక కార్యకర్తలు గొర్రె చిట్టిబాబు, వేముల వెంకన్న పాల్గొన్నారు.



మానుకోట పోలీస్ కార్యాలయంలో గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ కరపత్రాన్ని విడుదల చేస్తున్న ఎస్పీ

భూ సర్వేను పూర్తి చేయాలి

◆ జేసీ దామోదర్‌రెడ్డి ◆ బయ్యారం పీహెచ్‌సీ తనిఖీ



బయ్యారం పీహెచ్‌సీలో రిజిస్టర్లను పరిశీలిస్తున్న జేసీ దామోదర్‌రెడ్డి

బయ్యారం : భూ రికార్డుల సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలని జా యింట్ కలెక్టర్ దామోదర్‌రెడ్డి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మండలంలో ని రామచంద్రాపురం పంచాయతీలో మంగళవారం తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన బయ్యారం చేరుకున్నారు. అయితే వర్షం పడటంతో అటవీశాఖ అధికారుల సూచన మేరకు కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. అయితే అనంతరం బయ్యారం పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసి న జేసీ ఆస్పత్రిలోని ఓపీ,ఐపీ, డెలవరీ రిజిష్టర్లను పరిశీలించారు. పీహెచ్‌సీ ఆవరణలో నాటిన మొక్కలను పరిశీలించారు. తదనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డుల సర్వేపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. సర్వేలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వద్దొన్నారు. సర్వేలో తప్పనిసరిగా భూ హద్దులు పరిశీలించాలన్నారు. రైతు ఫీల్డ్ మీద ఉంటున్నాడా.. లేదా.. పాసుబుక్‌లోని సర్వే నెంబర్, రైతు పేరు, భూ హద్దులు సక్రమంగానే ఉన్నా యా..? లేవా? అన్నదానిపై క్షుణ్ణంగా పరిశీలన జరపాలన్నారు. వారసత్వ భూముల విషయంలో నిబంధనలకు లోబడి నడుచుకోవాలన్నారు. దీంతో పాటు రెవెన్యూ అభివృద్ధిని పెంచడం, ధ్రువీకరణ పత్రాల జారీ, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ తదితర అంశాల అమలు తీరుపై సుదీర్ఘంగా చర్చించారు.

కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ రామకృష్ణప్రసాద్, ఎంఆర్ఐలు చందర్‌రావు, బాగాలాల్, సర్వేయర్ సంజీవ్‌తో పాటు వీఆర్వోలు ఆంజనేయులు, ప్రసాద్, స్వప్న, మహేశ్వరీ, సుజాత, రాంబాబు, వీరభద్రం పాల్గొన్నారు.

హరిత లక్ష్యం చేరుకోవాలి

మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి..

రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎస్పీ సింగ్

మహబూబాబాద్ టౌన్ : హరితహారం లక్ష్యాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నాటిన ప్రతి మొక్కకు జియోట్యాగింగ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మంగళంరం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించి జిల్లాల్లో మూడవ విడత హరితహారం, మిషన్ భగీరథ పురోగతిని సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు చివరి నాటికి జిల్లాలో హరితహారం లక్ష్యాలను సాధించేందుకు తగు చర్యలు చేపట్టాలని చెప్పారు. నాటిన మొక్కలకు జియోట్యాగింగ్ ఏర్పాటు ప్రక్రియ నెమ్మదిగా నడుస్తోందని పేర్కొన్నారు. కలెక్టర్లు వీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. హరిత సైన్య దళాల ఏర్పాటుపై ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారని తక్షణమే జిల్లాల్లో హరితదళాలను ఏర్పాటు చేసి నివేదికను సమర్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. జియోట్యాగింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. మొక్కల సంరక్షణ హరిత దళాలతోనే సాధ్యమని ప్రజల్లో చైతన్యం కల్పించి దళాలను ఏర్పాటు చేయాలన్నారు. ట్రీగార్డులు ఎత్తుకెళితే వారిపై దొంగతనం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలో ఐదు హెక్టార్లలో స్మృతి వనం ఏర్పాటు చేయాలని సూచించారు. మిషన్ భగీరథ పనులను గడువులోగా పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలన్నారు.

కలెక్టర్ ప్రీతిమీనా మాట్లాడుతూ 1.15 కోట్ల మొక్కల లక్ష్యానికి గాను 42.01 లక్షల మొక్కలు నాటామని చెప్పారు. 1183 హరిత దళాలను నియమించామని 23 శాతం మొక్కలకు జియోట్యాగింగ్ చేశామని తెలిపారు. కార్యక్రమంలో హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌త్రివేది, చేనేత, పంచాయతీ రాజ్ కమిషనర్లు శైలజా, నీతుకుమారి ప్రసాద్, మానుకోట నుంచి జేసీ దామోదర్‌రెడ్డి, డీర్వో రాంబాబు, డీఎఫ్ఎవో కిష్టగౌడ్, మిషన్ భగీరథ ఈఈ రాములు,రవి కుమార్ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ప్రీతిమీనా



పంటలకు ముందే ధర నిర్ణయించాలి..

ఆకేరు, మున్నేరులపై లిఫ్టులు ఏర్పాటు చేయాలి..

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శెట్టి వెంకన్న

కురవి : రైతులు పండించిన పంటలు మార్కెట్‌కు రాకముందే ప్రభుత్వం ధర నిర్ణయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టి వెంకన్న డిమాండ్ చేశారు. కురవిలో మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆకేరు, ము న్నేరు వాగుల గుండ 90 టీఎంసీల నీరు ప్రతి సంవత్సరం సముద్రంలో కలుస్తుందన్నారు. ఈ వాగులపై అదనపు లిఫ్టులను ఏర్పాటు చేసి చెరువులకు నీరు మళ్లించాలన్నారు. రైతులు పండించే పంటల ఆధారంగా రుణాలు మంజూరు చేయాలన్నారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ఎస్సారెస్పీ జలాలతో చెరువుల ను, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. తగరం తిరుపతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి నక్క సైదులు, గంధసిరి శ్రీనివాస్, సయ్యద్ ఖాజా, కడియం సత్యం, జక్కుల మల్లయ్య, సీతారాంనాయక్ పాల్గొన్నారు.



కురవిలో సీపీఎం సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శెట్టి వెంకన్న